

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 10 మే 2025 పేజీలు 12


# రసాయనాల మామిడితో అనారోగ్యం



- పండ్లను కృత్రిమంగా మగ్గపెడుతున్న వ్యాపారులు
- ఫుడ్ సేఫ్టీ లేకుండా విక్రయాలు
- ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం
- అవగాహన అవసరమంటున్న వైద్యులు
- డబ్బులిచ్చి అనారోగ్యం తెచ్చుకోవడమంటే ఇదే అన్న మాట

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈ ఏడాది మామిడి పంట తిరుపతి ఉమ్మడి జిల్లాలో దాదాపు చాలా వరకు దెబ్బతింది. వాతావరణ ప్రతికూల పరిస్థితుల లేని కారణంగా పూత మాడిపోయింది. దీనిని వ్యాపారస్తులు ఆసరాగా చేసుకొని వినియోగదారుల జేబుకు చిల్లులు పెడుతున్నారు. గతంతో పోల్చుకుంటే మామిడి దిగుబడి తగ్గటంతో ధర పెరిగింది. ఇటీవల వాతావరణంలో చోటుచేసుకున్న అనూహ్య మార్పుల కారణంగా అకాల వర్షాలు, గాలులకు నేలరాలిన మామిడి కాయలను సేకరించి వాటిపై ప్రమాదకరమైన కాల్షియం కార్బైడ్ను ఉపయోగించి త్వరితగతిన రంగుతో పాటు పక్వానికి తీసుకొచ్చి రంగు మార్పు చేసి ప్రజలకు అమ్ముతున్నారు. అలాంటి ఆరోగ్యానికి హాని కలిగించే ఈతరహా రసాయనాలను వినియోగించకూడదని వైద్యులు సూచిస్తున్నారు. అనుభవమున్నవాళ్లు మాత్రం మామిడి కాయలు పక్వానికి వస్తున్నాయా లేక వీళ్లు మందులు వేసి మాగ పెట్టి అమ్ముతున్నారని తెలుస్తుంది. అదే అనుభవంలేని వారికి ఈ విషయం తెలియక చాలా మంది అవగాహన లేనివారు మామిడి పళ్ళను తిని అనారోగ్యం పాలు అవుతున్నారు.

**పక్వానికి వచ్చినవి ఇలా ఉంటాయి...**

ప్రస్తుత సీజన్లో మామిడి కాయలు పక్వానికి వచ్చినప్పుడు ప్రకృతి సిద్ధంగా వాటి నుంచి ఉత్పత్తి అయ్యే ఇథీలియన్ కారణంగా మామిడి కాయలు పండి

మిగతా 8లో

## గంగమ్మ జాతరలో భక్తుల తోటి వేషధారణ

**తిరుపతి, మేజర్‌న్యూస్:**

తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ దేవస్థానంలో గంగమ్మ జాతర సందర్భంగా శుక్రవారం భక్తులు తోటివేషం ధరించి అమ్మవారికి మొక్కులు చెల్లించి దర్శనం పొందారు. ఇది అనాదిగా వస్తున్న సంప్రదాయం. భక్తులు తోటివేషంతో అమ్మవారిని పూజించడం జాతరలో ప్రత్యేక ఆచారం. ఆలయ ఈఓ జయకుమార్ మాట్లాడుతూ పాలెగాళ్ల అరాచకాలను అరికట్టేందుకు అవతరించిన దేవతగా భక్తులు గంగమ్మను భావిస్తారు. భక్తులు ప్రతి రోజూ భిన్నమైన వేషాలు–బైరాగి, బండ, తోటి, దొర, మాతంగి, సున్నపు కుండలు వేషాలు ధరించి అమ్మవారికి మొక్కులు చెల్లించి ఆశీస్సులు పొందవచ్చునని కోరుచున్నాము. ఈ వేషధారణ భక్తి భావానికి






మిగతా 8లో

## గోవిందరాజస్వామి ఆలయంలో ఘనంగా బుగ్గోత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి గోవిందరాజస్వామివారి ఆలయంలో శుక్రవారం బుగ్గోత్సవం ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు జరుగనున్న ఈ ఉత్సవంలో మొదటిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి విశ్వరూప దర్శనం కల్పించారు. అనంతరంశ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలోని బుగ్గ వద్దకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారిని వేంచేపు చేశారు. మధ్యాహ్నం 2.30 గంటలకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, సమర్పణ, ఆస్థానం నిర్వహించారు. సాయంత్రం 5.30గంటలకు ఉభయనాంచారులతో కలసి శ్రీవారి ఊంజల్ సేవ, అనంతరం బుగ్గ వద్దకు ఊరేగింపుగా వచ్చి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. 6 గంటలకు మహాలక్ష్మీ అమ్మవారి ఆలయం వద్ద ఆస్థానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ శాంతి, ఏఈఓ మునికృష్ణా రెడ్డి, సూపరింటెండెంట్ చిరంజీవి, ఆలయ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను బాధ్యతగా పరిష్కరించండి

చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్

వివరాలు 4లో



## వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ భూ సేకరణ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరమందు వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని భూసేకరణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్‌తో కలిసి వర్చువల్ విధానంలో సబ్‌కలెక్టర్ రాఘువేంద్రమీనా, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు, భానుప్రకాష్ రెడ్డి, కిరణ్మయి సంబంధిత మండలాల తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక కలెక్టర్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, సంబంధిత అధికారులతో కలిసి వైజాగ్ చెన్నైఇండస్ట్రియల్ కారిడార్, ఏపీఐఐసీ అభివృద్ధి పనులలో భాగమైన



## వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ భూ సేకరణ పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

పలు ఇండస్ట్రియల్ కారిడార్‌కు సంబంధించిన భూసేకరణ, సిబిఐసి, విసి. ఐ సి, భూములు, ఏడిబి రోడ్లు తదితర పనులు,వాటర్ పైపు లైన్లు, రోడ్లు తదితర అంశాలపై విసిఐసి, రెవెన్యూ, ఏపీఐఐసీ, ఆర్అండ్‌బి శాఖల వారితో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్కు అభివృద్ధి పనులకు సంబంధించిన సంబంధించి నాయుడుపేట, మేనకూరు మండలాలకు సంబంధించిన గ్రామాలలో భూ సేకరణ పెండింగ్, రోడ్లు పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, నెల్లూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ శివకుమార్, ఆర్అండ్‌బి ఎస్ఈ మధుసూదన్ రావు, సంబంధిత మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్షకు 607 మంది హాజరు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో శుక్రవారం నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని ఈ పరీక్షలకు మొత్తం 911 మంది అభ్యర్థులకుగాను 607 (66.63శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్షలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో జరిగాయని, 911 అభ్యర్థులకుగాను 607 అభ్యర్థులు హాజరయ్యారని వెరసి మొత్తం 66.63 శాతం హాజరయ్యారని, 304 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరం, తాగునీరు, మౌలిక సదుపాయాలు ఏర్పాట్లను చేయడం జరిగిందని తెలిపారు. వేసవి ఎండల దృష్ట్యా పరీక్షలు రాసే విద్యార్థులు అస్వస్థకు గురికాకుండా తక్షణం వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచామని తెలిపారు.

## నేదురుమల్లి జనార్ధన్ రెడ్డికి ఘన నివాళులు

**వాకాడు, మేజర్‌న్యూస్:** దివంగత ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి 11 వర్ధంతి సందర్భంగా నేదురుమల్లి విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ మేరీగా మురళీధర్, నాయకులు కొడవలూరు దామోదర్ రెడ్డి, దువ్వూరు రమణారెడ్డి, సిద్ధారెడ్డి మధుసూదన్ రెడ్డి, వాకాడు ఉపసర్పంచ్ పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, షనీల్ రెడ్డి, నాగూర్ రెడ్డి, హిమ కుమార్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మాజీ ఎంపిపి దువ్వూరు మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ వెంకట రత్నం, అభిమానులు పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు.



## తిరుమలలో భద్రతాబలగాల మాక్ డ్రిల్

**తిరుమల, మేజర్‌న్యూస్:** ఆపరేషన్ సిందూర్‌తో పాక్ వెన్నులో వణుకు పుట్టించారు భారత సైనికులు. తిలకాన్ని కోల్పోయిన ఆడ పడుచులకు పాక్ ఉగ్ర మూకల రక్తంతో నెత్తుటి తిలకం దిద్ది ఆపరేషన్ సింధూర్‌తో భారత్ సత్తాను చూపారు. దీంతో తోక ముడిచిన పాక్ పలు ప్రాంతాల్లో కవ్వింపు చర్యకు పాల్పడుతోంది. గుంట నక్కల డాకిని దొంగ దెబ్బ తీయాలనే ఆలోచన చేస్తే దీటుగా ఎదుర్కొనే విధంగా తిరుమలలో సైతం మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో దేశంలోని పలు ప్రముఖ పుణ్య క్షేత్రాలను కేంద్ర రక్షణ శాఖ అప్రమత్తం చేసింది. మూడంచెల భద్రత కలిగిన టీటీడిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చిత్త చేసుకోకుండా రక్షణ దళాలు అప్రమత్తం అయ్యాయి. టీటీడీ విజిలెన్స్‌తో పాటు పోలీస్, ఎస్పీఎఫ్, ఆక్టోపస్, స్టేట్ ఇంటిలిజెన్స్ అధికారులు తిరుమలను జల్లెడ పడుతున్నారు. ఆక్టోపస్ టీటీడీ విజిలెన్స్ పోలీస్ శాఖ సంయుక్తంగా మాక్ డ్రిల్ ను ఏకకాలంలో మూడు ప్రాంతాల్లో నిర్వహించాయి. శ్రీవారి ఆలయం ముందు ఉన్న అఖిలాండం, జీఎన్సీ టోల్ గెట్, షాపింగ్ కాంప్లెక్స్ వద్ద మాక్ డ్రిల్ నిర్వహించారు. డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్, సివిల్ పోలీసులు, ఆక్టోపస్ దళాలు ఏకకాలంలో తనిఖీలు నిర్వహిస్తున్నామని డీఎస్పీ విజయ్ శేఖర్ తెలిపారు.





## వెంకటరెడ్డి పల్లిపాలెంలో అవగాహన కార్యక్రమాలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని నెల్లిపూడి గ్రామ పంచాయతీలోని వెంకటరెడ్డి పల్లిపాలెంలో ఐసిడియస్ సీడీపీఓ మునీకుమారి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో మే నెల నుండి జూన్ వరకు ప్రతి మంగళ, ప్రతి శుక్రవారం జరుగుతాయి ముఖ్యంగా బాల్య వివాహాలు యొక్క పునరుత్పత్తి, ఆరోగ్యం, ఆరోగ్య ప్రభావాల గురించి వివవరించారు. వ్యక్తిగత గురించి వివరించారు ఆరోగ్యం గురించి వివరిరీరు తల్లితండ్రులకు పిల్లలకి ఫోన్లు ఇవ్వరాదు పిల్లలని చదవమనది, సంగీతం వినమంది, మంచి పిల్లలతో స్నేహంగా ఉండాల ని చెడకి దూరం ఉండాలి. ఎవురు చెప్పిన వాళ్ళ మాట వినకండి తల్లితండ్రులనం గారవించడి పెద్దల్ని గౌరవించండి మనకు చదువు గౌరవాన్ని ఇస్తుందన్నారు.బాగా చరువుండి మంచి నడవడిక గా వుండుడి. ఎవరికైనా దైర్యంగా సమాధానం చెప్పండి. ప్రతి గురువారం ఐరన్ మాత్రలు వేనుకోండి.టి.టి లు వేసుకోండి (10 కి 16 పం1కి) వేయించుకోండి ఈ కార్యక్రమంలో సిడిపిఓ మునుకుమారి సూపర్వైజర్ బుజ్జమ్మ అంగన్వాడి కార్యకర్త చెన్నమ్మ మహిళా పోలీస్ అమరావతి ఏఎన్ఎం నాగమణి కిషోర్ బాలికలు తల్లి దండ్రులు పాల్గొన్నారు.





## 12 నుండి ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు :డీఆర్ఓ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఈనెల 12 నుండి 20 వరకు జిల్లాలో జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ రాత పరీక్షలకు సంబంధంచిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫిరెన్స్‌హాల్‌లో సంబంధిత అధికారులతో జిల్లాలో జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ నిర్వహణపై సమీక్ష నిర్వహించి డిఆర్ఓ మాట్లాడుతూ 12 నుండి 20వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉ. 9 నుండి మ 12వరకు రెండవ సంవత్సరం విద్యార్థులకు మ 2.30 నుండి సా.05.30 వరకు పరీక్షలు జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లు పూర్తయ్యాయని పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. తిరుపతి జిల్లాలో ఈ పరీక్షలకు మొత్తం 64 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని మొత్తం 30,182 మంది విద్యార్థులు హాజరు కానున్నారన్నారు. ఈ పరీక్షల కొరకు ముగ్గురు డిప్యూటీ తహశీల్దార్లను ఫ్లైయింగ్‌స్క్వాడ్ అధికారులుగా వ్యవహరిస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్‌లు, వైర్లెస్ హెడ్‌సెట్స్ తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి ఉండదని, పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు, ఆర్టీసి బస్సు సౌకర్యం, విద్యుత్ అంతరాయం లేకుండా సంబందిత శాఖల అధికారులు చూడాలన్నారు. అలాగే తాగునీరు, టాయి లెట్స్ సక్రమంగా ఉండాలని, విద్యార్థుల సౌకర్యార్థం సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్‌టిసి వారు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.




## ప్రభుత్వ ఆస్పత్రులలో కాన్పులు చేసుకోవాలి

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** గర్భవతులు ప్రభుత్వ ఆస్పత్రులలో కాన్పులు చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వినయ్ తెలిపారు. శుక్రవారం రొంపిచెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు గుండె, బీపీ, షుగర్ ఉదర, రక్త పరీక్షలను చేశారు. వారు మాట్లాడుతూ గర్భవతులు ప్రభుత్వ ఆస్పత్రులలో కాన్పులు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పులు చేసుకోవడం తల్లి, బిడ్డకు సురక్షితమన్నారు. అలాగే గర్భవతులు క్రమం తప్పకుండా ఐరన్ మాత్రలు, కాల్షియం మాత్రలను ప్రతిరోజు వేసుకోవాలని సూచించారు. ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి మాట్లాడుతూ గర్భవతులు ప్రతిరోజు తాజా ఆకుకూరలు, కూరగాయలు పండ్లు, కోడిగుడ్లను తీసుకోవాలన్నారు. పౌష్టికాహారమైన ఎండు ఖర్జూరాలు, ద్రాక్ష, బాదంపాలు తీసుకోవాలన్నారు. నూనె, మసాలా కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవడం మంచిది కాదని అన్నారు. గర్భవతులు శిశువు పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని కోరారు. పుట్టిన బిడ్డకు జీరో డోస్ పోలియో చుక్కలు, ఇంజక్షన్, హెపటైటిస్ బి, ఇంజక్షన్ బీసీజీ వేయించాలన్నారు. గర్భవతులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే సంపూర్ణ పోషణను తప్పక తీసుకోవాలని కోరారు. మాతా, శిశు మరణాలు నివారించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ కాంతమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దేవత రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పులివర్తి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తిరుపతిరూరల్ మండల పరిధిలోని పరిధిలోని పూతలపట్టు, నాయుడు పేట జాతీయ ప్రధాన రహదారి తనపల్లి క్రాస్ తాజ్ హోటల్ సమీపంలో దేవత రెస్టారెంట్‌ను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రారంభించారు. ముందుగా రెస్టారెంట్‌కు చేరుకున్న ఎమ్మెల్యేకి దేవత రెస్టారెంట్ యజమానులు చిరంజీవి, సాయి పుష్పగుచ్ఛాలు అందించి దుశ్శాలవతో ఘనంగా సత్కరించి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం టిడిపి నాయకులతో కలిసి అల్పాహారం చేసిన అనంతరం రెస్టారెంట్ యజమానులతో మాంసాహారం టిఫిన్ చాలా రుచికరంగా ఉందని భుజం తట్టి మెచ్చుకున్నారు ఖాలీగా ఉన్న సమయంలో తరుచూ మీ హోటల్‌కు వస్తామని సపోర్ట్ చేసారు. సాయి, చిరంజీవిలు మాట్లాడుతూ అందరికి అందుబాటులో ఉండే విధంగా 24 గంటలు రుచిగా శాఖాహారం , మాంసాహారం టిఫిన్, భోజనం సరసమైన ధరలకు అనుగుణంగా ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఉపాధి హామీ ఆఫీస్ నుండి జ్యూస్ బండికి దొంగ కరెంట్

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని ఎంపీడీఓ ఆఫీస్ వెనుక వైపు ఉన్న ఉపాధి హామీ ఆఫీస్‌లో నుండి జ్యూస్ బండికి మిక్సీ తిరగ దానికి లైట్లు వెలగడానికి గత కొన్ని సంవత్సరాల నుండి దొంగ కరెంట్ వాడుతున్నారు. ఈ విషయమై జ్యూస్ బండి వారిని అడగగా ఆఫీసుకు కొంత అమౌంట్ కడుతున్నామన్నారు. ఉపాధి హామీ ఏపీఓ శివ కుమారుని వివరణ కోరగా కరెంట్ అయితే తీసుకుంటున్నారని, డబ్బులైతే వారి దగ్గర నుండి తీసుకోలేదన్నారు. ఈ విషయంపై ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాల్సి ఉంది.



## మాతమ్మ కొలుపు మహోత్సవం

**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు గ్రామంలోని అరుంధతివాడలో వెలసియున్న మాతమ్మ అమ్మవారి దేవస్థానంలో కొలుపు మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈనెల 7నుండి 11వరకు కొలుపు మహోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అమ్మ వారికి అభిషేకం ప్రత్యేక పూజలు, పరుశురాముని ముగ్గు, జమదగ్ని తపస్సు, వనం కొరుకుట, కార్తీక యుద్ధం వంటి కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యాక్రమాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## చెన్నకేశవుని పల్లకీ సేవలో అపశృతి

**గూడూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో అపశృతి చోటు చేసుకుంది. గురువారం రాత్రి స్వామికి పల్లకీ సేవ నిర్వహిస్తున్న సమయంలో విద్యుత్ షాక్ తగిలి యువకుడు మృతి చెందారు. ప్రతి వారం నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా పల్లకీ సేవ నిర్వహిస్తుండగా విద్యుత్ అలంకరణ చేసి ఉన్న షామియాన వేసి ఉక్కు పైపు షార్ట్ సర్క్యూట్ కారణంగా షాక్ తగిలి పడిపోగ నిర్వాహకులు ఆసుపత్రి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు ప్రాంతీయ వైద్యశాల వైద్యులు నిర్ధారించారు. మృతుని కుటుంబ సభ్యులను అన్ని విధాల ఆదుకుంటామని నిర్వాహకులు తెలిపారు.

## జాతీయ మానవ హక్కుల జిల్లా సహాయ కార్యదర్శిగా పులి కంటి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా సహాయ కార్యదర్శిగా పెద్ద పంజాణి మండలం చల్లావారి పల్లి గ్రామానికి చెందిన పులి కంటి శ్రీనివాసులును ఎన్నిక చేసినట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి.మునిరత్నం ఓ ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం పలమనేరు పట్టణంలో మానవ హక్కుల కార్యాలయం నందు మణి అధ్యక్షతన నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. డి.వి.మునిరత్నం మాట్లాడుతూ పులి కంటి శ్రీనివాసులు చదువుకున్న వ్యక్తిగా సమాజం పట్ల మంచి అనుభవం ఉన్న వ్యక్తి అని ప్రస్తుతం ప్రజల్లో ఉన్న అసమానతలను తొలగించి మానవ హక్కులపై ప్రజలకు అవగాహన కల్పిస్తారనే నమ్మకముతో ఎంపిక చేసామన్నారు. మానవ హక్కుల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు సోమరాజు, చంద్రకళ, సరస్వతి, పార్థసారథి, గుర్రం సుబ్రహ్మణ్యం, మాట్లాడుతూ మానవ హక్కులు సంస్థలో పనిచేయడానికి మంచి అనుభవం ఉన్న వ్యక్తులను మాత్రమే ఎన్నిక చేయగలుగుతామని, ప్రస్తుతం ఎంపికైన శ్రీనివాసులు జిల్లా సహాయ కార్యదర్శిగా ఎంపిక కావడం చాలా సంతోషమన్నారు. అదేవిధం గా పులికంటి శ్రీనివాసులు మాట్లాడుతూ తనపై నమ్మకముతో మానవ హక్కుల జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు ఆ నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా నిరంతరం ప్రజల కోసం పనిచేసి మానవ హక్కులపై ప్రజలకు అవగాహన కల్పిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సాంబశివ, మునిరత్నం, తిప్పయ్య అన్నపూర్ణ, భూదేవి, శ్రీదేవి, శివ, వినోద్, అనుమప్ప, ఐదు మండలాల ప్రతినిధులు 40మంది హాజరైనారు.



## డాక్టర్ చందన ప్రియ పదవి బాధ్యతలు స్వీకరణ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** యూపీఎస్సీ కాకా తోపు నందు నూతనంగా డాక్టర్ చందన ప్రియ పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఇందులో భాగంగా కాక తోపు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయడంలో జరిగింది. గర్భవతుల నమోదు అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎల్లవేళలా ఉదయము 9 నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు యూపీఎస్సీ కాకా తోపు నందు అందుబాటులో ఉంటానని ప్రజలందరూ దీనిని గమనించి వైద్య సేవలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి జయశంకర్, వైద్య సిబ్బంది ఉషాకుమారి, అమ్ముదా, పార్వతి, వాణి, ప్రియా, తదితరులు పాల్గొన్నారు.



## రాకేష్ చౌదరి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద బీమా మంజూరు

**రాకేష్ చౌదరి కుటుంబానికి చెక్కును అందజేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మండలం పరిధిలోని మామిడి మానుగడ్డ గ్రామానికి చెందిన కందులవారిపల్లి ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి జనవరి 18వ తేదీన ఏనుగుల దాడిలో మృతి చెందిన విషయం తెలిసిందే. రాకేష్ చౌదరి టిడిపి సభ్యత్వ నమోదు కార్డు ద్వారా కుటుంబసభ్యులు ప్రమాద భీమా నమోదు చేయించి రాష్ట్ర పార్టీ కార్యాలయం నుండి 5 లక్షల ప్రమాద బీమా మంజూరు చేసింది .చెక్కును ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగారాకేష్ చౌదరి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం రాకేష్ తల్లి, భార్యలను వారి కుటుంబ స్థితిగతులను అడిగి తేలుకున్నరు. ఏమైన అవసరమైతే మండలనాయకులను కానీ, నన్ను కానీ సంప్రదించాలని రాకేష్ చౌదరి కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, గౌస్ బాషా, ఏజీ బాల, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వందేమాతరం అని నినదించండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతదేశ సమగ్రతను దెబ్బతీయాలని చూస్తున్న పొరుగు దేశమైన పాకిస్తాన్ కుట్రలను అడ్డుకోవడానికి మనందరం కలిసికట్టుగా భారత ప్రభుత్వానికి అండగా నిలవాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే ప్రతీ ఒక్క భారతీయుడు వందేమాతరమంటూ నినదించాలని తెలుగుదేశం పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు వెళుతున్న భారతదేశాన్ని చూసి ఓర్వలేని పాకిస్తాన్ తన కుట్రపూరితమైన వైఖరి తో తీవ్రవాదాన్ని పెంచి పోషిస్తూ, ముష్కర మూకలను మన దేశంలోకి జొప్పించి అస్థిర పరచాలన్న కుట్రను భగ్నం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రతీ చర్యకు యావత్ భారతదేశం అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. పాకిస్తాన్ ప్రోద్బలంతో దేశంలోకి జొరబడాలని చూస్తున్న తీవ్రవాదులను, వారికి మద్దతుగా నిలుస్తున్న పాకిస్తాన్ సేనలను అడ్డుకోవడానికి తనవంతుగా సేవలందించడానికి ముందుకు వచ్చిన శ్రీసత్యసాయిజిల్లా, పెనుకొండ నియోజకవర్గం, గోరంట్ల మండలానికి చెందిన మురళీనాయక్ అనే సైనికుడు ప్రాణాలు కోల్పోవడం విషాదకరమని, దేశం కోసం ప్రాణాలర్పించిన అమర వీరుడు మురళి నాయక్‌కు స్థానిక పూసలవీధి కూడలిలో ఆయన చిత్రపటాన్ని ఉంచి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డా.జి.దశరథాచారి, రెడ్డివారి గురవారెడ్డి, మిన్నల్ రవి, గాలి మురళి నాయుడు, రావిళ్ళ మునిరాజానాయుడు, డా.నివేదిత మోరె, నాగమల్లి దుర్గాప్రసాద్, డా.యం. ఉమేష్‌రావు, బాలాజీ రెడ్డి, కాసరం రమేష్, వజ్రం కిషోర్, దొరైరాజ్ రెడ్డి, మునిరాజాయాదవ్, నారాయణ, చంద్రశేఖర్, కె.వి.ప్రతాప్, మురళి, షేక్ మహబూబ్ బాషా, చాంద్‌బాషా, యం.యస్.రెడ్డి, నాగరాజు, భాస్కర్, మణికంఠ, ఆనంద్ గౌడ్, రమేష్, సతీష్, కిరణ్, వినోద్, వెంకటస్వామి, సురేష్, లోకేష్, నూర్‌మొహమ్మద్, చాంద్‌బాషా, ముజీబ్, రియాజ్ పాల్గొన్నారు.

## పెద్దపంజాణి సీఈఓగా రామరాజు

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పెద్దపంజాణి మండల ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం సీఈఓగా రామరాజు శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. పెద్ద పంజాణి సీఈఓగా పని చేసిన చంద్రశేఖర్ రామ సముద్రం మండలానికి బదిలీ కాగా పెద్దపంజాణి సీఈఓగా రామరాజు శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. సీఈఓ రామరాజు మాట్లాడుతూ నేను గతంలో పెద్దపంజాణి మండల సీఈవోగా పనిచేశానని మరలా బదిలీపై మండలానికి వచ్చానని, సహకార సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, సహకార సంఘం సభ్యులు, రైతులు సంఘ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్ రమేష్, సీనియర్ ఇన్స్పెక్టర్ రెడ్డెప్ప పాల్గొన్నారు.



## ఆటో కార్మికుల యూనియన్ ప్రారంభం

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** దొరవారి సత్రం మండలంలోని పలు గ్రామాల ఆటో కార్మికులు కార్మిక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. శుక్రవారం ఏకొల్లు, కుప్పారెడ్డిపాలెం, అక్కరపాక గ్రామాల ఆటో యజమానులు సిఐటియు కార్మిక అనుబంధ సంఘాన్ని సిఐటియు నియోజకవర్గ నాయకుడు లక్ష్మయ్య లాంచనంగా ప్రారంభించారు. ఆటో కార్మికులకు ఏ సమస్య ఎదురైనా ఎల్లవేళలా మరి సమస్యల పోరాటానికి సంఘటితంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ మండల అధ్యక్షులు కరీమ్, కార్యదర్శి వెంకటరమణ, పలు గ్రామాల ఆటో కార్మికులు, ఏకొల్లు మాజీ ఎంపీటీసీ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.



## బాల్య వివాహాలతో అనారోగ్య సమస్యలు :డాక్టర్ దినేష్

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలతో తల్లీ బిడ్డలకు అనారోగ్య సమస్యలు చుట్టుముడతాయని వల్లిపేడు పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ దినేష్ తెలిపారు. శుక్రవారం వల్లిపేడు గ్రామంలో కిశోరి వికాసం-వేసవి సెలవులు కార్యక్రమంలో బాగంగా కిశోరి బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులో వివాహం చేయడం వలన అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని వారికి కలిగే పిల్లల్లో కూడ సమస్యలు వస్తాయన్నారు. బాలికలకు వివాహ వయస్సు వచ్చిన తర్వాతనే వివాహం చేయాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. చిన్న వయస్సు లో వివాహం చేస్తే చట్ట పరమైన ఇబ్బందులు ఉన్నాయిని తెలియ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రేణుకమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ భువనేశ్వరి, మహిళా కార్యదర్శి శశి, కార్యకర్తలు పరమేశ్వరి, వాణి, ఆశ వర్కర్‌లు, కిశోరి బాలికలు, తల్లులు పాల్గొన్నారు.



**పున్నపువారిపాళెంలో...** మండల పరిధిలోని పున్నపువారిపాళెం గ్రామంలో కిశోరి వికాసం-వేసవి సెలవులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ రేణుకమ్మ, కార్యకర్త కామాక్షి, సహాయకులు పాల్గొన్నారు.

# సచివాలయం నుంచి ఆరోగ్య కేంద్రాన్ని ప్రైవేటు బిల్డింగులోకి మార్పు

**కొటాల పంచాయతీలో పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొటాల గ్రామపం చాయతీలో పలు అభివృద్ధి పనులను స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని ప్రారంభించారు. కొటాల గ్రామపంచాయతీ లోని గుర్రప్పగారి పల్లి, బందర్లపల్లి, కొటాల మాదిగవాడ గ్రామాలలో సుమారు కోటి రూపాయల అభివృద్ధి పనులకు శుక్రవారం ప్రారంభోత్స వానికి వచ్చిన ఎమ్మెల్యే పులివర్తి నానికి మండల అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పంచాయతీలలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గ్రామపంచాయతీ సచివాలయం నుంచిప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అద్దె భవనంలోకి మార్చి నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని రిబ్బన్ కట్ చేసిప్రారంభించారు. గ్రామంలోత్రాగునీటి కోసం బోరు వేసి,బోరుకు మోటర్ బిగించి ప్రారంభించారు. అనంతరం నూతన కల్వర్టు నిర్మాణానికి భూమి పూజచేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు, సిబ్బందికి తెలిపారు.ప్రజలు ఆరోగ్య కేంద్రంలో బీపీ ,షుగర్, క్యాన్సర్,వైద్య పరీక్షలు చేసుకొని ట్రీట్మెంట్ పొందాలన్నారు. ముఖ్యంగా స్త్రీలు ఓరల్,రొమ్ము పట్ల జాగ్రత్తపడి పింక్ బస్సు ద్వారా చెక్‌అప్ చేసుకుని ఆరోగ్యంగా ఉండా లన్నారు. కొటాల పిహెచ్‌సిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆశా వర్కర్ల సేవలు మరువలేమనీ మీకు ఏ సమస్యలు ఉన్న నా దృష్టికి తీసుకువస్తే సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని సిబ్బందికి తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా తాగునీటికి ఇబ్బంది పడుతున్నారని తెలి సిన వెంటనే గ్రామంలో బోరు వేసామన్నారు. గత వైసీపీ ప్రభు త్వంలో వర్షాకాల సమయంలో ఐతేపల్లి – రంగంపేట మార్గ మధ్యం లో పంచాయతీ పరిధిలోని కల్వర్టు కొట్టుకుపోయింది. గత ప్రభుత్వం లో ఎన్నిసార్లు అధికారులకు గత పాలకులకు చెప్పిన పట్టించుకున్న దాఖలాలు లేవు. నూతనంగా కల్వర్టునిర్మించుకునేందుకు భూమి పూజ చేశామన్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్, ఎంపీడఓ వెంకటరత్నం, తహశీల్దార్ శివరామ సుబ్బయ్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ మురళీకృష్ణ,డాక్టర్లు ప్రియాంక, రాజ్‌కుమార్, కుసుమ, శిరీష, నాయకులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, గౌస్‌బాషా, సు ధారాణి, సర్పంచ్ గంగులమ్మ, సిహెచ్ఓ వెంకటమ్మ, ఎంపీ హెచ్వో ఈశ్వరయ్య, చింతామణి, వెంకటేశ్వరరావు, శ్యామల, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ప్రజా సమస్యలను బాధ్యతగా పరిష్కరించండి : ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలను అధికారులు బాధ్యతగా పరిష్కరించా లని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. శుక్రవారం చిత్తూరు లోని ఎమ్మెల్యే కార్యాలయం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. వివిధ సమస్యలతో కార్యక్రమానికి విచ్చేసి వినతుల సమర్పించిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించాలని సూచించారు. మున్సిపల్ శాఖకు సంబంధించి పారిశుద్ధ్యం, వీధి దీపాలు ఇతరత్రా సమస్యలను రెండు రోజుల్లో పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన చేసి అంచనాలు రూపొందించి సమర్పించాలన్నారు. రెవెన్యూ సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. శుక్రవారం నాటి కార్యక్రమంలో మొత్తం 66 వినతులు, ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, ఎంహెచ్వో డా లోకేష్, ఎంఈ వెంకటరామి రెడ్డి, నగరపాలక, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, డివిజన్, క్లస్టర్ ఇన్చార్జులు, నాయకులు పాల్గొన్నారు.



# గంగమ్మ జాతరకు ప్రత్యేక ఏర్పాట్లు

**– నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగరంలో జరగనున్న గంగమ్మ జాతరల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ నగరంలో గంగమ్మ జాతరలో జరిగే బజారు వీధి, గిరింపేట, సంతపేట, మురకంబట్టు, పంచాలిపురం, కొంగారెడ్డిపల్లి, కట్టమంచి, దొడ్డిపల్లి ప్రాంతాల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న గంగమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. జాతర జరిగే పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగ్గా ఉంచాలని, జాతర జరిగే రోజుల్లో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా సిబ్బందిని షిఫ్టులవారీగా కేటాయించాలన్నారు. భక్తుల సమర్పించే అంబలిని ఎప్పటికప్పుడు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు తాగునీటికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. బారికేటింగ్ వ్యవస్థ పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బందిని సమన్వయం చేసుకొని అధికారులు ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంహెచ్వో డా లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

# కాణిపాకం ఆలయంలో ఆలయ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి : ఆలయ ఈఓ పెంచల కిషోర్

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి ఆస్థాన మండపం నందు శుక్రవారం దేవస్థానం నందు పనిచేయు అన్ని విభాగాల అధిపతులు, అర్చకులు, వేద పండితులు సిబ్బంది తదితరులతో ఆలయ ఈ.వో పెంచల కిషోర్, సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఈ.వో మాట్లాడుతూ ఆలయ సిబ్బంది అందరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అలాగే స్వామివారి సందర్శ నార్థనార్థం సుదూర ప్రాంతాలనుంచి తరలి వచ్చే భక్తులు పట్ల మర్యాదతో ప్రవర్తించాలి, సిబ్బంది ఎవరైనా తెలిసిన వారు దర్శనార్థమై విచ్చేసిన వారికి దర్శనం టికెట్లు కచ్చితంగా తీసుకోవాలి, దర్శనం విషయాలలో ఎలాంటి అవకతవకలు జరిగినచో కఠిన చర్యలు ఉంటాయని ఈ.వో హెచ్చరించారు, అలాగే స్వామి వారి దర్శనార్థమై విచ్చేయు భక్తులకు దేవస్థానం నందు కల్పించవలసిన సౌకర్యములు, భక్తులు, దాతల పట్ల సిబ్బంది ప్రవర్తించవలసిన విధి విధానములు గురించి దేవస్థానమునకు ఆదాయవనరుల అభివృద్ధికి పెంచుకునే మార్గాలను ప్రతి ఒక్కరు సిబ్బంది దేవస్థానమునకు సహకరించాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఈ.ఈ వెంకట నారాయణ, ఏఈఓలు ఎస్వీ కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, ధనంజయ, ప్రసాద్, సూపరింటెంట్ కోదండపాణి, వాసు, అర్చకులు, వేద పండితులు, అన్ని విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 14 మందికి జరిమానా

**– ప్రజలు ట్రాఫిక్ నియమ నిబంధనలను తప్పకుండా పాటించాలి. అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు : ట్రాఫిక్ డీఎస్పీ**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణచారి ఇన్స్పెక్టర్లు సుబ్బా రెడ్డి, సంజీవ్ కుమార్ , భాస్కర్ నాయక్ వార్డు కేసుల వివరాలు వెల్లడించారు. తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 9 మంది ముద్దాయిలను 4 వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి నందు హాజరు పరచగాజడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి 10,000/- చొప్పున మొత్తం 14 మందికి 1,4 0000/- జరిమానా తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్., అభినందించినారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ సిబ్బంది బాధ్యత తో విధులు నిర్వర్తించాలని సూచించారు.

# శ్రీవారి అభిషేక సేవలో పాల్గొన్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఉదయం అభిషేక సేవలో మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కెఆర్ శ్రీరామ్, నిర్మాత బండ్ల గణేశ్ లు వేర్వేరుగా స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు.





# శ్రీవారిని దర్శించుకున్న బీజేపీ ఎమ్మెల్సీ సోమువీర్రాజు

**తిరుమల, మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని బీజేపీ ఎమ్మెల్సీ సోమువీర్రాజు దర్శించుకున్నారు. ఉదయం స్వామివారి విరామ సమయంలో బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. మీడియాతో సోమువీర్రాజు మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ శ్రీవారి ఆశీస్సులతో విజయం సాధించింది. సైనికులకు ఉత్సాహం, శక్తిని ఇవ్వాలని స్వామి వారిని కోరుకున్న సుదర్శన్ ఎస్400 పాకిస్తాన్ పై దాడి చేయడానికి వినియోగించి పాక్ ఆర్థిక మూలాలపై దెబ్బ కొట్టే ప్రయత్నం చేస్తుంది సైన్యం. ప్రధాని మోదీకి మనోధైర్యంను కల్పించాలని కోరుకున్న అని తెలిపారు.



# ఆలయ కుంభాభిషేక ఉత్సవాల్లో ఎమ్మెల్యే

**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు రూరల్ మండలం అలుకూరపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణ భజన మందిరం మహా కుంభాభిషేక ఉత్సవాల్లో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పాల్గొన్నారు. గ్రామస్తులు, స్థానిక నాయకులు ఎమ్మెల్యేకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, తెదేపా నాయకులు చంద్రప్రకాష్, జయచంద్ర నాయుడు, నీలకంఠ నాయుడు, సుబ్బానాయుడు, గిరి తదితరులు పాల్గొన్నారు.



# బాబు వస్తే జాబు గ్యారెంటీ : ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** బాబు వస్తే జాబు గ్యారంటీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 11 నెలల లోనే డీఎస్సీ ని ప్రకటించిందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. శుక్రవారం నగరం లోని రాఘవ థియేటర్ సమీపం లో గల కుట్టి స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత మెటీరియల్ పంపిణీతో పాటు శిక్షణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మాజీ



ఎమ్మెల్సీ దొరబాబు, చూడా చైర్మన్ కటారి హేమలత, నగర మేయర్ అముద, మాజీ జడ్పీ చైర్మన్ గీర్వాణి చంద్రప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రవ్యాప్తంగా 16,347 డీఎస్సీ పోస్టులను విడుదల చేశారని తెలిపారు. కాగా డీఎస్సీ కోచింగ్ పొందడానికి ఆర్థిక స్తోమత లేని ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ కోసం అయ్యే ఖర్చులను సహితం ప్రభుత్వం అందిస్తోందన్నారు. కావున అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు కొల్లా మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల పాలనలో వైకాపా ప్రభుత్వం ఉద్యోగాలకు సంబంధించి ఏ ఒక్క నోటిఫికేషన్ విడుదల చేయలేదని, కుటుంబ ప్రభుత్వం అధికారంలో చేపట్టిన తేడాదిలోపే నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడంలో భాగంగా డీఎస్సీ ని విడుదల చేసిందని అన్నారు. తదనంతరం కుట్టి కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీలో భాగంగా తమ సంస్థ ద్వారా చిత్తూరు, పలమనేరు నియోజకవర్గాలలో అభ్యర్థులకు ఉచిత శిక్షణతో పాటు, ఉచితంగా మెటీరియల్ అందించడం, అభ్యర్థులకు భోజన వసతి కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కుట్టి స్టడీ సర్కిల్ డైరెక్టర్ పవన కుమారి, టిడిపి రాష్ట్ర బీసీ నాయకులు వెంకటేష్ యాదవ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



# పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ కాలువల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయండి : కమిషనర్ మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను, అఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు. నగరంలోని కొర్లగుంట ఆరోగ్య ఫార్మసీ వద్ద, కరకంబాడి మార్గంలోని సిపిఆర్ అపార్ట్మెంట్ వద్ద, రామానుజ కూడలి నుండి శంకరంబాడి కూడలి వరకు పెండింగ్ లో ఉన్న డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను స్మార్ట్ సిటీ ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, అఫ్కాన్స్ సంస్థ ప్రతినిధులతో కలిసి శుక్రవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ కాలువల వలన ప్రజలకు, వాహన చోదకులకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు సమన్వయం చేసుకుని త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే గరుడ వారధి డివైడర్ల మధ్యలో ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్తవి నాటాలని, అలాగే పూల మొక్కలు కూడా ఎక్కువగా నాటి సుందరంగా ఉండేలా చూడాలన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, డిఈలు రాజు, ఏసిపిలు బాలాజి, మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, ఆప్కన్స్, ఏతకాం ప్రతినిధులు ఉన్నారు.

# కుప్పం తిరుపతి గంగమాంబ అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పాతపేటలో నెలవైన శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ అమ్మవారిని శుక్రవారం ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ దర్శించుకున్నారు.అమ్మవారి దర్శనానికి విచ్చేసిన ప్రభుత్వ విప్ , జిల్లా కలెక్టర్ వారికి



ఆలయ కమిటీ చైర్మన్ రవి చంద్రబాబు స్వాగతం పలికారు.అనంతరం ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రవి చంద్రబాబు, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గుడిపల్లి మండలంలో భూగర్భ జలాల పెంపునకు అవసరమైన చర్యలు చేపట్టండి : జిల్లా కలెక్టర్

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలో భూగర్భ జలాల పెంపునకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్‌తో కలిసి క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కుప్పం నియోజక వర్గం గుడిపల్లి మండలంలో త్రాగునీటి సమస్య పరిష్కారానికి తీసుకొంటున్న చర్యలపై గుడిపల్లి మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆర్ డబ్ల్యూ ఎస్,ఎం పి డి ఓ,ప్రజా ప్రతినిధులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుడిపల్లి మండలంలో ప్రస్తుతం ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ అవసరమైన చోట బోర్లు వేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను, ఎంపీడీఓను ఆదేశించారు. జిల్లాలో భూగర్భ జలాలు నీటి మట్టం నకు సంబంధించి గుడిపల్లి మండలం చివరి స్థానంలో కలదని,ఇందుకు శాశ్వత పరిష్కారం కోసం ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో చెరువులను బలోపేతం చేయడం,పూడిక తీత పనులు చేపట్టడం,చెరువుల అను సంధానం పనుల చేపట్టేందుకు అవసరమైన ప్రతిపాదనలను ఎంపీడీఓ ఇరిగేషన్ అధికారులు,ఏ పి ఓ కలిసి సమన్వయం చేసుకొని సిద్ధం చేయాలని ఆదేశించారు. డ్రైనేజ్ కాలువల నిర్మాణమునకు సంబంధించి ప్రతిపాదనలు పంపాలన్నారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువ ద్వారా చెరువులను నింపే విషయాన్ని పరిశీలించాలని రైతులు కోరగా హెచ్ ఎన్ ఎస్ ఎస్, ఇరిగేషన్ అధికారులతో చర్చిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్ డబ్ల్యూ ఎస్ డీఈ పురుషోత్తం, ఎం పి డి ఓ రాధాకృష్ణ, మండల అధ్యక్షులు బాబు నాయుడు, బేటప్పా నాయుడు, హేమంబర్ గౌడ్, చంద్ర, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# బొజ్జల కుటుంబం ఎప్పటికీ మనకు శత్రువు

**- తొందరలో బొజ్జల కుటుంబం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు : బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైయస్సార్ పార్టీ కుటుంబ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్సార్ పార్టీ కార్యకర్తలను అన్యాయంగా ఇబ్బంది పెడుతున్న అధికారులను. తెలుగుదేశం పార్టీ నాయకులను. కార్యకర్తలను విడిచి పెట్టే ప్రసక్తే లేదు. పేద ప్రజలు పక్షాన నిలుస్తున్న నాపై టీడీపీ వాళ్లు అన్యాయంగా కేసులు పెడుతున్నారు. నాచుట్టూ ఉన్న నా మనుషులు పైన కూడా కేసులు పెట్టి ఇబ్బంది పెడుతున్నారు. ఇది మంచి సంప్రదాయం కాదు. భవిష్యత్తులో దీనికి తగిన మూల్యం ప్రతి ఒక్కరు చెల్లించుకుంటారు. తెలుగుదేశం వారు అక్రమంగా పెట్టే కేసులను ధైర్యంగా ఎదుర్కొంటాం. రేపు మా టైం వస్తుంది జగన్ అన్న 2.0 చూస్తారు - మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తి నియోజకవర్గం, తొట్టంబేడు మండలం నాయకులు, కార్యకర్తలతో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి తొట్టంబేడు మండల అధ్యక్షులు ఉన్నం వాసుదేవ నాయుడు ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం



ఈరోజు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బియ్యపు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. 2019 నుండి 2024 వరకు మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నికలు వరకే ప్రత్యర్థులు ఆ తర్వాత ఎవరికి ఏ అవసరం వచ్చినా సహాయం చేసి అందరూ బాగుండాలని కోరు కున్నాము ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో ఉన్న వారు కూడా మన దగ్గర ఎంతో సహాయం పొందిన వాళ్లు ఉన్నారు. కానీ నేడు శ్రీకాళహస్తిలో ఆ పరిస్థితి లేదు శ్రీకాళహస్తి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఒక కొత్త సాంప్రదాయానికి తెలుగుదేశం ప్రభుత్వం నాంది పలికారు. రైతుల పొలాలను దున్నేయడం, టేకు చెట్లు కాల్చివేయడం విలేకరులు పై దాడి చేయడం, ప్రశ్నిస్తున్న వారిపై కేసులు పెట్టి పోలీస్ స్టేషన్లో తీసుకెళ్లి చిత్ర హింసలు పెట్టడం మనం చూస్తున్నాము. పేద ప్రజలు పక్షాన నిలబడ్డం కోసం వారికి అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఉండలేక వెళ్లి వాళ్లకు అండగా నిలబడినందుకు నామీద కేసులు పెట్టారు కానీ మీరు పెట్టే కేసులకు నేను భయపడను . నన్ను నమ్ముకున్న వారిని మీరు ఇబ్బంది పెట్టాలని చూస్తే దానికి తగిన మూల్యం చెల్లించుకుంటారు. త్వరలోనే వాళ్ళందరినీ కూడా సన్మానించే కార్యక్రమం చేయబోతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల వై.ఎస్.ఆర్.సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేపు శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి జయంతి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని పెరుమాళ్ళ పల్లెలో ప్రతిష్టించ బడిన శ్రీ లక్ష్మి నృసింహస్వామి జయంతి మహోత్సవాలను



ఈనెల 11వ తేది ఆదివారం ఘనంగా నిర్వహిస్తున్నట్లుఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు ఏ.చెంగారెడ్డి,ఎ.ఉమాపతి రెడ్డి సంయుక్తంగా తెలిపారు. ఉత్సవంలో భాగంగా ఆదివారం ఉదయం సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొని 6 గం"లకు అభిషేకం, అలంకరణ, కుంకుమార్చన, నైవేద్య హారతులు ఇచ్ఛిభక్తులకు సర్వ దర్శన ఏర్పాట్లుచేస్తారని తెలిపారు. అనంతరం 11 గం"లకుశ్రీ లక్ష్మి నృసింహ స్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తారని,ఈ కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు ఇద్దరికీ రూ.750ల రుసుం చెల్లించి కళ్యాణోత్సవం లో పాల్గొన వచ్చుమని తెలిపారు. అనంతరం అన్నదానం, సాయంత్రం 6 గం" లకుస్వామి అమ్మవార్లను గ్రామోత్సవం నిర్వ హిస్తామని తెలిపారు. రాత్రి 9గం" లకు ఏకాంతసేవ నిర్వహిస్తారని తెలిపారు.

# ఎర్రచందనం స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష

**-మూడు లక్షల రూపాయల జరిమానా**

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష, 3లక్షల రూపాయల జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఏఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి శుక్రవారం తీర్పు నిచ్చారు.ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు రూపొందించిన ప్రత్యేక కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్సు ఎస్పీ పీ.శ్రీనివాస్ పర్యవేక్షణలో గతంలో నమోదయ్యి, కోర్టులో విచారణ దశలో ఉన్న కేసుల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా ప్రణాళికలు రూపొందించారు. ఇందులో భాగంగా క్రైమ్ నెంబరు 56/2018 కేసులో ఒక ముద్దాయి అరెస్టయ్యాడు.ఇతను తమిళనాడుకు చెందిన విజయకుమార్ కాగా, ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ నాగపట్ల ఈస్ట్ బీటు,తిరుపతి డివిజన్ లో పట్టుబడ్డాడు.ఈ కేసు విచారణ పూర్తి చేసుకోవడంతో గత నెల 22వ తేదీన న్యాయమూర్తి శిక్ష ఖరారు చేయగా,ఇతను కోర్టుకు హాజరు కాలేదు.దీంతో అతనిపై నాన్ బెయిలబుల్ వారెంట్ (ఎన్ బీడబ్ల్యూ)ను జారీ చేశారు.పోలీసులు ఇతనిని పట్టుకుని,శుక్రవారం న్యాయమూర్తి ముందు హాజరు పరిచారు.న్యాయమూర్తి స్మగ్లరుకు ఐదేళ్ల జైలు శిక్ష,రూ.3లక్షల జరిమానాను ఖరారు చేస్తూ తీర్పునిచ్చారు.ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులో అతి విలువైన సహజ సంపద అయిన ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేయడమే కాకుండా, అడవిలోకి అక్రమ ప్రవేశం చేసిన నేరస్తులకు కూడా ఇది ఒక హెచ్చరికగా పరిగణించబడుతుందని టాస్క్ ఫోర్సు అధికారులు తెలిపారు.ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా సహకరిస్తున్న కోర్టు సిబ్బందిని అభినందించారు.

## 12న భారతీయ విద్యా భవన్‌లో.."వైశాఖ పూర్ణిమ"వేడుకలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈనెల 12వ తేదీ సోమవారం పౌర్ణమి రోజున స్థానిక జూపార్క్ రోడ్డులోని భారతీయ విద్యా భవన్ పాఠశాల ప్రాంగణం"నందు "వైశాఖ పూర్ణిమ "పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు భారతీయ విద్యా భవన్ డైరెక్టర్ ఎన్. సత్యనారాయణ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కార్యక్రమంలో భాగంగా ఉదయం 9 గంటల నుంచి 10-30 గంటల వరకు శ్రీ దక్షిణామూర్తి హెూమం,అన్నపూర్ణ భవాని ప్రసాద సిద్ధి ప్రభ అవహంతీ హెూమం,సాయంత్రం 5-30 నుండి పాఠశాల ఉద్యోగ సిబ్బంది,ఇతర ఆధ్యాత్మిక సంస్థలు, భక్తులు అలాగే నగర ప్రజలచే విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన వివరించారు. కార్యక్రమం అనంతరం పవిత్రమైన తిరుమల గిరులను చూస్తూ తిరువెంకటనాధునికి పవిత్ర కొండహారతి సమర్పిస్తామన్నారు.ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ఆయన కోరారు. భారతీయ విద్యా భవన్ ప్రాంగణానికి రాలేని వారు వారి ఇంటి వద్ద నుంచే కొండ హారతిని ఇవ్వాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు.

## యువత జాతీయ విజ్ఞాన సంపద



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** దేశం ప్రధాన ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని యువతను జాతీయ సంపదగా తీర్చి దిద్దడంలో ఉన్నత విద్య కీలక పాత్ర పోషిస్తుందని జే ఎన్ టి యు ఇంజనీరింగ్ కళాశాల పులివెందుల మెడికల్ ఇంజనీరింగ్ విభా గాధిపతి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. మండలంలోని వెంకటరామపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం బి ఫార్మసీ చివరి సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేణుగోపాల్ రెడ్డి, రేణిగుంటకు చెందిన గ్లోరీ ఫార్మా కెమ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రామచంద్రారెడ్డి, జెఎన్‌టియు ఇంజనీరింగ్ కళాశాల కలికిరి వైస్ ప్రిన్సిపల్ త్యాగరాజన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నూతన టెక్నాలజీ విద్యార్థులు అవగాహన చేసుకుంటూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో త్యాగరాజన్ మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులకు ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు వృత్తిపరంగా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ప్రసంగించారు. ఈ కార్యక్ర మంలో విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరిం చాయి. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** విద్యుత్ వినియోగదారులకు శనివారం మధ్యాహ్నం 02:00 నుండి సాయంత్ర 05:00 వరకు 132/33 శాంతిపురం నందు విద్యుత్ లైన్ల మరమ్మతుల కోసం విద్యుత్ కు అంతరాయం ఉంటుందని కావున శాంతిపురం, రామకుప్పం మరియు వి కోట మండలాల పరిధిలో గల 33/11 (మొత్తం 18 సబ్ స్టేషన్లు)లో విద్యుత్ సరఫరాకు అంతరాయం వుంటుందని డివిజనల్ ఇంజనీర్ హిమ్మత్ సాగర్ తెలిపారు పై మండలాల వినియోగదారులు ఈ విద్యుత్ అంతరాయానికి సహకరించాలని తెలిపారు.

## భారత సైన్యానికి సెల్యూట్ : తలపా దామోదరం రెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జమ్మూ కాశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి తరువాత పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై జరుగుతున్నటువంటి సింధూర్ ప్రతిఘటన చర్యలో భారతదేశ సైనిక త్రివిధ దళాలు క్షేమంగా విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ రేణిగుంట మండలం వెదల్ల చెరువు ఆలయం వద్ద ప్రత్యేక పూజలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ సందర్భంగా తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రముకలపై విరోచితంగా పోరాడుతున్నటువంటి భారతదేశ సైనిక దళాలు విజయం సాధించాలని, అదేవిధంగా తీవ్రవాదుల ఉనికి మానవ మునుగడుకు ముప్పని అటువంటి వారి పట్ల భారతదేశ ప్రభుత్వ చర్యలు గర్వించదగ్గ విషయమని ఇటువంటి సమయంలో భారతదేశంలో ప్రతి ఒక్కరూ ఏకమై భారతదేశం యొక్క ఐక్యతను చాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట మండల అధ్యక్షులు చెరుకు తోట రాహుల్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేందర్ రెడ్డి, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన ఆరాధన మహెూత్సవాలు



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతంలోని జి.యన్టి. రోడ్‌లో ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో అంగరంగ వైభవముగా జరుగుతున్న 332 వ ఆరాధన మహెూత్సవములు శుక్రవారం ఘనంగా ముగిసాయి, మూడు రోజుల పాటు ఆలయ కమిటీ అధ్యక్షులు చిట్టేటి పెరుమాళ్ అధ్వర్యం లో జరిగిన ఈ ఉత్సవాలలో భాగంగా చివరి రోజు వీరబ్రహ్మేంద్ర స్వామి ,గోవిందమ్మ మూలవిరాట్లకు ప్రత్యేక అభిషేకాలు చేసి పుష్పాలంకారణాలు చేశారు, హెూమాలు వేసి పూజలు చేశారు, మధ్యాహ్నం అందరికి అన్నప్రసాదాలు పంచిపెట్టారు,ఈ కార్యక్రమంలో చిట్టేటి పెరుమాళ్ సోదరులతో పాటు,మాజీ మునిసిపల్ చైర్మన్ నూలేటి విజయలక్ష్మి ,నూలేటి రమణయ్య దంపతులు ,బట్టా సుబ్రహ్మణ్యం ,చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంకాల పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ డైట్ సమీపంలో వెలసిన అంకాల పరమేశ్వరి ఆలయంలో ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అర్చకులు జగదీష్ మాట్లాడుతూ ఆదివారం అమావాస్య సందర్భంగా ఆలయం వద్ద పొంగళ్ళు పెట్టడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రేమావతి సేవలు మరువలేనివి : ఎస్వీడబ్ల్యుడి ప్రిన్సిపాల్



**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో తెలుగు విభాగాధిపతిగా పిడి. ప్రేమావతి కళాశాలకు అందించిన సేవలు మరువలేనివని ఆ కళాశాల ప్రస్తుత ప్రిన్సిపాల్ డాక్టర్ నారాయణమ్మ అన్నారు. డాక్టర్ ప్రేమావతి శుక్రవారం పరమపదించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కళాశాల నందు సంతాప సభ బాధాతప్త హృదయాలతో జరిగింది. ప్రిన్సిపాల్ డాక్టర్. తిరుమల నారాయణమ్మ ఆధ్వర్యంలో ఈ సభను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శివైక్యం పొందిన ప్రేమావతి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రేమావతి వారి సేవలు మరువలేనివి అన్నారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్.కృష్ణవేణి మాట్లాడుతూ కళాశాల ప్రాణంగా బ్రతికిన ప్రేమావతి వారు 'నేను - నా కళాశాల' అనే పుస్తకం రాసిన ధన్యజీవి అన్నారు. కళాశాల హాస్టల్ వార్డెన్ హేమలత మాట్లాడుతూ తాను ప్రేమావతికి పూర్వ విద్యార్థినని, క్రమశిక్షణను వారి నుండి నేర్చుకున్నానన్నారు. డాక్టర్ ఉమా రాణి మాట్లాడుతూ కళాశాలకు న్యాక్ బృందం వచ్చిన సందర్భంలో ప్రేమావతి వారు కళాశాల గురించిన విలువైన సమాచారాన్ని అందించారన్నారు. ఐక్యు ఏసి కో-ఆర్డినేటర్ డాక్టర్.భువనేశ్వరి మాట్లాడుతూ కుటుంబ సభ్యురాలిగా ప్రేమావతి వారు తనతో అనుబంధంగా ఉండేవారని అన్నారు. ఈ సంతాప సభలో విశ్రాంత జంతు శాస్త్ర విభాగాధిపతి డాక్టర్. నిగార్ సుల్తానా, డాక్టర్ జ్యోతి,డాక్టర్. కే.పీ.పద్మజ,వెంకటలక్ష్మి , నాగ పద్మ, డాక్టర్.వసుధ, సూపరింటెండెంట్ శాంతి,డాక్టర్. విద్యుల్లత,డాక్టర్.జయశ్రీ, సాయికుమారి, డాక్టర్ సునీత,డాక్టర్. శ్రీలక్ష్మీ ,డాక్టర్.మహేశ్వరి ,డాక్టర్.కస్తూరి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## శనీశ్వరాలయ నాలుగవ వార్షికోత్సవం

**- 17వ తేదీ ముని వాహన సేవ**



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల చెరువు పంచాయతీ ఛాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ శనీశ్వర ఆలయ నాల్గవ వార్షికోత్సవాలు ఈనెల 16 17 18 వ తేదీల్లో మూడు రోజులు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్య శర్మ తెలియపరిచారు. శుక్రవారం నాలుగో వార్షికోత్సవం కరపత్రాలను సామాజిక సమరసత సేవ బృందంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ శనీశ్వర ఆలయ నాల్గవ వార్షికోత్సవంలో భాగంగా 16వ తేదీ గణపతి పూజ, గణపతి హెూమం,శనీశ్వర స్వామి తైలాభిషేకం ప్రత్యేక పూజలు, గోపూజ, విశేషాలు అభిషేకాలు, చండీ హెూమం , పంచలోహ శ్రీ శనీశ్వర విగ్రహం, పంచలోహ మారుతీ విగ్రహం ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు. 17వ తేదీ హిందూ మత అతి పురాతన ఆచారమైన శ్రీ మునివాహన సేవ అత్యంత వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. మృత్యుంజయ హెూమం , పీఠాధిపతుల ఉపదేశం జరుగుతుందన్నారు. 18వ తేదీ శ్రీ ఆమూరి సుబ్రహ్మణ్యం వారి బృందంచే సంగీత విభాగం కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా సమరసత సేవ ఫౌండేషన్ సహా కన్వీనర్ బోడి రెడ్డి దామోదర్ రెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## పంట సాగులో స్కిల్ అప్ ఆధునిక సాంకేతిక వినియోగంపై అవగాహన



**ఐరాల మేజర్‌న్యూస్:** ఐరాల మండలం కామినాయనపల్లి రైతు సేవా కేంద్రంలో కామినాయనపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బంగారమ్మ ఆధ్వర్యంలో రైతులకు పంటసాగులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కోసం అవగాహన కార్య క్రమం శుక్రవారం ఉదయం నిర్వహించారు. ఈసందర్బంగా పర్య వేక్షణ అధికారి టివిఎస్ రజనీ కుమారి మాట్లాడుతూ పంట సాగులో స్మార్ట్ ఫోన్ ద్వారా పంట సాగుకు తోడ్పాటునిచ్చే వివిధ రకాల యాప్‌ల గురించి ఆచరణాత్మకంగా వివరించడం జరిగింది. మాస్టర్ ట్రైనర్ కె.సి హేమంత్ చేతులు మీదుగా రైతులు తమ స్మార్ట్ ఫోన్ ద్వారా వ్యవసాయం నకు ఉపయోగపడే యాప్ లను మొబైల్ లో ఇన్స్టాల్ చేసి వాటి వినియోగం,వాటి ద్వారా కొత్త పంటల సాగు విధానాలు, చీడ పీడలు గుర్తింపు,సలహాలు, వాతావరణ పరిస్థితులు, ప్రభుత్వ పథకాలు సమాచారం, మార్కెటింగ్ సమాచారం, సదుపాయాలు లాంటివి ఆధునిక సాంకేతికతతో తెలుసుకొని అధిక ఆదాయం పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.హెచ్ ఏ. రామ చైతన్యలతోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు..క్రీడలు, వ్యాయామం అలవాటు చేసుకోవాలి

### -విసి జేవి.రమణ సూచన

**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్ న్యూస్:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు అలాగే వ్యాయామం అలవాటు చేసుకోవాలని శ్రీ వెంకటేశ్వర



పశు వైద్య కళాశాల వైస్ ఛాన్సలర్ డాక్టర్ జెవి.రమణ సూచించారు.శుక్రవారం తిరుపతి కెనరా బ్యాంక్ సిబ్బంది కళాశాల బాలికల వసతిగృహం కు 50 వేల రూపాయల విలువచేసే క్రీడా పరికరాలను(టేబుల్ టెన్నిస్ బోర్డు, షటిల్ బ్యాట్స్, క్యారం బోర్డు) కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) కింద ఏర్పాటు చేశారు. వీటిని వైస్ ఛాన్స లర్ డాక్టర్ జె.వి.రమణ,రీజనల్ హెడ్ (డిజిఎం) ఎం.రామ్మోహన్‌లు వారి చేతుల మీదుగా ప్రారంభించారు.అనంతరం విసి మాట్లాడుతూ..క్రీడలు వ్యాయామం ద్వారా మానసిక ఉల్లాసం కలుగుతుందని,తద్వారా విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు.క్రీడా పరికరాలను కళాశాలకు విరాళంగా అందజేసిన కెనరా బ్యాంక్ సిబ్బందికి ఈ సందర్భంగా విసి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ వీరబ్రహ్మయ్య, అసోసియేట్ డీన్ డాక్టర్ పి.జగపతి రామయ్య,వార్డెన్లు కే.లక్ష్మి కవిత, శాంతిలక్ష్మి కెనరా బ్యాంక్ డీజీఎం సువర్ణ కృష్ణ,ఏజీఎం ప్రవీణ్ కుమార్ పెద్దలు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల మండల కేంద్రంల మోగరాలపల్లి, పాపిశెట్టిపల్లి అంగన్వాడీ కేంద్రంలో బాల్యవివాహాల పై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారంనిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ స్వర్ణలత దేవి పాల్గొన్నారు ఈ సందర్భంగా స్వర్ణలత దేవి మాట్లాడుతూ బాల్యవివాహాలు పూర్తిగానిర్మూలిద్దాం. బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే చట్టరీత్యా నేరం. బాల్యవివాహాలను ద్వారా జీవితం మొత్తం కష్టాలు పాలవుతామని బాలికలకు సూచించారు. బాలికలు ఆరోగ్యకరమైన, పౌష్టికాహారం మంచి ఆహారం సూచిం చారు. సమాజంలో జరిగే బాలికలపై అత్యాచారాలను దృఢంగా ఎదుర్కోవాలని బాలికలకు సూచించారు. బాలికలు తమను తాము కాపాడుకో గల శక్తి కలిగి ఉండాలని బాలికలకు తెలిపారు. బాలికల శ్రేయస్సు కోసం ప్రభుత్వము కిశోర వికాస కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి గ్రామాలలో బాల్యవివాహాలను జరగకుండా చూడాలని,అలా ఎవరైనా బాల్యవివాహాలకు ప్రోత్సహిస్తే చట్టరీత్యా నేరమని స్వర్ణ లతా దేవి తెలిపారు. బాలికలు పోషణ అభయాల్లో



భాగమై ఆరోగ్య పోషణ బలవర్ధమైన ఆరోగ్యకరమైన ఆహారం స్వీకరణ అంశాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పోషకాహార లోపంతో ఉన్న పిల్లలను గుర్తించి వారికి తగిన విధంగా పోషకాహారం అందించేటట్లు చూపించారు. ఆరు సంవత్సరాల లోపల పిల్లలను బరువు ఎత్తు వారి స్థితి సాధారణ స్థితికి వచ్చేటట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గ్రామంలో ఉన్న లబ్ధిదారులకు తెలియజేయడం జరిగిందన్నారు. వేసవి సెలవుల్లో కిశోర వికాసం కార్యక్రమాన్ని అంగన్వాడి కేంద్రం ద్వారా బాలికలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్వర్లతాదేవి. అంగన్వాడీ టీచర్లు యువ శ్రీ, గౌతమి, శైల, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## ఐ.ఓ.బి బ్యాంక్ మేనేజర్‌ను సత్కరించిన జూలియన్ రాజు బృందం



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ అరుల్ దాసన్ సత్కరించిన ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు మిత్ర బృందం. శుక్రవారం రేణిగుంట బ్రాంచ్ నందు నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు అందించు పుష్పగుచ్ఛం అందించి దుసాలువతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రేణిగుంట పంచాయతీ సర్పంచ్ నగేషం, మండల కో ఆప్షన్ మెంబర్ హసన్ సాహెబ్, తులసి రాజన్, సిహెచ్ ఐజయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ అసిస్టెంట్ బ్యాంక్ మేనేజర్‌గా ఐ.ఓ.బి బ్యాంకుతో తనకున్న అనుబంధాన్ని తెలిపారు. రేణిగుంట ఐ.ఓ.బి బ్యాంకుకు గొప్ప పేరు ఉందని అన్నారు.మన ఖాతాదారుల మద్దతుతో బ్యాంకును ప్రగతి పథంలో తేవాలని కోరారు.

## పుష్పగిరి మఠంలో గురు సంక్రమణ పరిహార హోమం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం తేరువీధి పుష్పగిరి మఠంలో ఈ నెల 11వతేదీన గురు సంక్రమణ పరిహార హోమం నిర్వహిస్తున్నారు. శ్రీశివ శక్తి సేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ పూజాది కార్యక్రమాలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రహాల్లో పంచమ గ్రహమైన బృహస్పతి వృషభరాశి నుండి మిథున రాశిలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా ఈ శాంతి హోమ పూజలు చేస్తున్నట్ల చెప్పారు. ప్రతియేటా బృహస్పతి ఒక రాశి నుంచి మరొక రాశిలోకి ప్రవేశించే సమయంలో ఈ పరిహార, శాంతి హోమ పూజలు నిర్వహించడం అనవాయితీగా వస్తోంది. అందులో భాగంగా ఈ ఏడాది కూడా నిర్వహిస్తున్న ఈ పూజల్లో భక్తులు పాల్గొని గురువు కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గుంటలు వరకు ఈ హోమాది పూజా కార్యక్రమాలు సాగుతాయన్నారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించనున్నట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు.

## కౌలు రైతులు దరఖాస్తు చేసుకోండి

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** కోగిలేరు గ్రామపంచాయతీ రెవెన్యూ పరిధిలో ఉన్న కౌలు రైతులు కోగిలేరు గ్రామ వీఆర్వో వద్ద దరఖాస్తు చేసుకోవాలని అగ్రికల్చర్ అసిస్టెంట్ గురునాథ్ తెలిపారు. కౌలు రైతులు భూమి యజమాని పాస్ బుక్, 1బి, యజమాని ఆధార్ కార్డు, కౌలు రైతుకు సంబంధించిన ఆధార్ కార్డు జిరాక్స్‌తో పాటు ఫోన్ నెంబర్లను అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని కౌలు రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పేదలకు అందుబాటులో శ్రీకాళహస్తి భక్తకన్నప్ప ఆసుపత్రి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీ శ్రీకాళహస్తి భక్త కన్నప్ప ఉచిత కంటి హాస్పిటల్,మ శ్రీ శుక బ్రహ్మాశ్రమంలో శుక్రవారం డిజిటల్ విజన్ జశ్వంత్ హాస్పిటల్ కి దానం ఇచ్చారు... ఓపెనింగ్ చేయడం జరిగింది. ఆపరేషన్ అయినా పేషంట్లకు ఉచిత మెడిసిన్ పంపిణీ కార్యక్రమంలో విష్ణు బేరియం ప్రైవేట్ లిమిటెడ్ ఊరందూరు కంపెనీ చేతులు మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుందర్ రామ్ రెడ్డి పేట జనార్ధన్. కుమారస్వామి హాస్పిటల్ కోఆర్డినేటర్ దొరస్వామి హాస్పిటల్ స్టాఫ్ అండ్ నర్సులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల జాబితా సరిచూసుకోండి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ అర్హత కలిగిన రైతుల జాబితాను సచివాలయంలో సరిచూసుకోవాలని కోగిలేరు సర్పంచ్ రమేష్ బాబు తెలిపారు. కోగిలేరు గ్రామపంచాయతీ పరిధిలో అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి రైతులకు సుమారు 1100 ఖాతాలు వుండగా అర్హులైన 773 మంది రైతుల ఖాతాలు, వారి వివరాలు గ్రామ సచివాలయంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జాబితాలో పేర్లు నమోదైన రైతులు 1బి, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్ ను సచివాలయంలో ఇన్చార్జి అగ్రికల్చర్ అసిస్టెంట్ గురునాథ్ దగ్గర అందజేసి పరిశీలన ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నారు. 773 మంది రైతులకు సంబంధించి పరిశీలన ప్రక్రియ పూర్తికాగానే సంబంధిత రైతులు ఈకేవైసీ కూడా చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని రమేష్ బాబు కోరారు.

## రైలు నుండి జారిపడి యువకుడి మృతి



**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** సిర్పూర్ -కోయంబత్తూర్ ఎక్స్ ప్రెస్ రైలు నుండి ఓ ప్రయాణికుడు జారిపడి మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది.సూళ్లూరుపేట జి ఆర్ పి,ఎస్ఐ చెన్నకేశవులు సమాచారం మేరకు దొరవారిసత్రం మండల పరిధిలోని అక్కడ పాక రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద ఓ గుర్తు తెలియని మృతదేహం స్థానికులు గుర్తించే సమాచారం ఇవ్వడం జరిగింది.తీవ్ర గాయపడి ఉన్న ఆ వ్యక్తి వద్ద ఉన్న టిక్కెట్ వివరాలు పరిశీలిస్తే అస్సాం రాష్ట్రానికి చెంద కచార్ జిల్లా,సి చార్ ప్రాంతానికి చెందిన వాడుగా గుర్తించారు.ఆ ప్రాంతం నుండి తమిళనాడు రాష్ట్రంలోని కాట్పాడి వెళుతున్నట్లు రైల్వే టికెట్ ద్వారా నిర్ధారించారు.రైలు నుండి జారిపడిన గుర్తు తెలియని వ్యక్తి (35) వయసు కలిగి ఉన్నట్లు నిర్ధారించారు.తీవ్ర గాయాల పాలు కావడంతో స్థానికులు 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం సులూరుపేట తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు ఎస్సై చెన్నకేశవులు తెలిపారు.శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూళ్లూరుపేట,సిహెచ్సికి తరలించి కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు వివరాలు వెల్లడించారు.

## ఘనంగా దివంగత సీఎం నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి వర్ధంతి

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో నేదురుమల్లి అభిమానులు, వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో దివంగత మాజీ సీఎం ఎన్ జే ఆర్ చిత్రపటంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక త్రిభుని సెంటర్ లోని దివంగత సీఎం నేదురుమల్లి జనార్దన్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



వెంకటగిరి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు, వైద్యులు డాక్టర్ బొలిగర్ల మస్తాన్ యాదవ్ మాట్లాడుతూ వెంకటగిరి ప్రాంతానికి దివంగత సీఎం నేదురుమల్లి జనార్దన్ రెడ్డి ఎంతో చేశారని, దానికి కొనసాగింపుగా మరింత సేవలు అందించేందుకు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డిని మనకు అండగా ఆయనే పంపారని తాను భావిస్తున్నట్లు తెలిపారు. వైయస్సార్సీపి సీనియర్ నాయకుడు మాజీ కౌన్సిలర్ చిట్టేటి హరికృష్ణ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేయడంతో పాటు అన్ని చట్టసభల్లో సేవలందించిన ఘనత నేదురుమల్లి జనార్దన్ రెడ్డికి దక్కిందని కొనియాడారు. పద్మశాలి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నక్క వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎందరో నాయకులకు రాజకీయ ఓనమాలు దిద్దించి, తనదైన ముద్ర తో దశాబ్దాల కాలంగా జిల్లా రాజకీయాలను శాసించిన పెద్దాయనగా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నేదురుమల్లి జనార్దన్ రెడ్డి గుర్తుండిపోతారని తెలిపారు.

## దేశ రక్షణ సైనికుల సహాయార్థం రూ.5 లక్షల విరాళం

**- దాతృత్వాన్ని చాటుకున్న పీజీ హాస్టల్ యజమాని జ్యోతి కృష్ణ**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** దేశం కోసం వీరోచితంగా పోరాడుతున్న సైనికుల సంక్షేమం కోసం తిరుపతిలోని పీజీ హాస్టల్స్ యజమాని జ్యోతి కృష్ణ తన పుట్టినరోజును పురస్కరించుకొని రూ. 5 లక్షల రూపాయల చెక్కు ను అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం ఎన్.సి.సి క్యాడెట్ కార్యాలయంలో గ్రూప్ కమాండర్ సత్యేంద్ర దయాల్ కు జ్యోతి కృష్ణ చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో జ్యోతి కృష్ణ మాట్లాడుతూ దేశరక్షణ కోసం రణరగంలో ప్రాణాలను ఫణంగా పెట్టి వీరోచితంగా పోరాడుతున్న రక్షణ దళాలకు భారతపౌరుడుగా తనవంతు రూ.5లక్షలు విరాళాన్ని తన పుట్టిన రోజు సందర్భంగా అందజేయడం జరిగిందని చెప్పారు.ప్రపంచంలోనే భారత రక్షణ రంగం ప్రథమస్థానంలో ఉండాలని, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నా వంతు బాధ్యతగా చిరు విరాళం తండ్రి శ్రీనివాసుల నాయుడు చేతుల మీదుగా అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి భారతీయుడు పిల్లలకు విద్యార్థి దశ నుంచి దేశభక్తిని నూరిపోయాలని, భరతమాత సేవలో తరించేందుకు ప్రోత్సహించాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో విరాళం అందించిన జ్యోతికృష్ణ కుటుంబసభ్యులు, ఎన్సీసీ అధికారులు అనూప్, తదితరులు పాల్గొన్నారు.

## దివికేగిన "విద్యా కుసుమం" డాక్టర్ డి.ఎమ్.ప్రేమావతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లాలోని నంగమంగలం గ్రామంలో జన్మించి సరస్వతి ముద్దుబిడ్డగా పేరుగాంచిన డాక్టర్ డి ఎమ్.ప్రేమావతి తన విద్యాభ్యాసం బొమ్మ సముద్రం వీధి బడిలో చదువుకొని,అనంతరం కళాశాల విద్యని తిరుపతి టిటిడి విద్యాసంస్థల్లో చదివి అక్కడనే ఉద్యోగంసాధించారు. 1958 సంవత్సరంలో శ్రీ పద్మావతి కళాశాలలో (టిటిడి)ప్రవేశించి 2000వరకు కళాశాలతో అనుబంధం కలిగి ఉన్నారు.తెలుగు అధ్యాపకురాలిగా 1965 సంవత్సరంలో అధ్యాపక వృత్తిని చేపట్టి, కళాశాల తెలుగు విభాగాధి పతిగా కొనసాగారు.అధ్యాపకురాలిగా ఉంటూనే రెసిడెన్స్ ట్యూటర్ గా అదనంగా సేవలందించారు అనేక పరిశోధనాత్మక సంస్థలలో సభ్యురాలుగా ఉంటూ తెలుగు సాహిత్యానికి విశిష్ట సేవలు అందించారు.ఆనాటి ప్రముఖ విద్యావేత్త శ్రీ పద్మావతి కళాశాల నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి మూర్తికి వెన్నుదన్నుగా నిలిచారు.ఆమె ఆధ్వర్యంలో పనిచేసి అనేక విలువలకు మారుపేరుగా నిలిచారు రాజేశ్వరి మూర్తి పదవీ విరమణ చెందిన తదనంతరం కళాశాల పురోభివృద్ధిలో తనదైన ముద్రని చాటుకున్నారు.ప్రేమావతి పదవి విరమణ చెందిన తర్వాత కూడా నెలలో రెండు పర్యాయాలు కళాశాలలు సందర్శిస్తూ 83 సంవత్సరాల వయసులో కూడా కళాశాలలో జరిగే ప్రతి కార్యక్రమానికి విచ్చేసి విద్యార్థినిలకు, ప్రిన్సిపాళ్ళకు, అధ్యాపకులకు దిశా నిర్దేశం చేస్తూ నిత్యం కళాశాల అభివృద్ధిని కాంక్షిస్తూ వారందరికీ ఆదర్శప్రాయంగా ఉండేది. డాక్టర్ ప్రేమావతి శుక్రవారం శివైక్యం చెందడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. వారు నేర్పిన విలువలు సంప్రదాయాలు నేటికీ అనుసరిస్తున్నామని పద్మావతి డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రస్తుత ప్రిన్సిపాళ్లు డాక్టర్ సి.భువనేశ్వరి, డాక్టర్ టి.నారాయణమ్మ, అధ్యాపకులు మరియు సిబ్బంది వారితో వున్న అనుబంధాన్ని తలుచుకొని కన్నీటి పర్యంతమై ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.



## కిశోర వికాసం-వేసవి శిక్షణ తరగతులు

**- బాల్య వివాహం నిర్మూలిద్దాం - సచివాలయ కోఆర్డినేటర్ జోత్స్న**




**గుడిపాల, మేజర్ న్యూస్:** గుడిపాల మండల కేంద్రంలో కిల్లారిపల్లి అంగన్వాడి కేంద్రం వద్ద కిశోర వికాసం వేసవి శిక్షణ తరగతులు సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ పెరిల్లా, సచివాలయాల కోఆర్డినేటర్ జోష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోత్స్న మాట్లాడుతూ బాల్యవివాహాలు పూర్తిగా నిర్మూలిద్దాం. బాలికలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహాలు చేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. 18 సంవత్సరాలు నిండకుండానే బాల్యవివాహాలు జరిపిస్తే చట్టపరమైన నేరమని తెలిపారు. రుతుస్రావం మరియు లైంగిక పరమైన సమస్యలను వివరించడం ఈ కిశోర వికాసం ముఖ్య ఉద్దేశమని ఆమె తెలిపారు. యుక్త వయసులో ఏర్పడే సమస్యలపై అవగాహన కల్పించాలన్నారు. బాలికలకు ఆత్మరక్షణ ఎంతో అవసరమని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెరిల్లా మాట్లాడుతూ బాలికలకు సమాజంలో జరిగే అత్యాచారాల గురించి, వాటిని నివారణ చర్యలు వివరించాలన్నారు. బాలికలకు అన్ని విషయాలపై అవగాహన కల్పించాలన్నారు. శారీరక మరియు మానసిక దృఢ సంకల్పం కలిగి ఉండాలన్నారు. బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత,సంపూర్ణమైన ఆరోగ్యం కలిగి ఉండాలన్నారు. బలహీనమైన బాలికలను గ్రామాలలో గుర్తించి అంగన్వాడి కేంద్రం ద్వారా శిక్షణ తరగతులు పౌష్టిక ఆహారాన్ని కల్పించాలన్నారు.ప్రభుత్వము బాలికలపై శ్రద్ధ వహిస్తున్న కార్యక్రమాలపైబాలికలకు అవగాహన కల్పించాలన్నారు.. బాల్య వివాహాలు జరిపిస్తే చట్ట నేరమని అలా జరిపించిన వారు తల్లిదండ్రులు శిక్షార్హులని ఆమె తెలిపారు. బాల్య వివాహాలు జరిపిస్తే జీవితంలో ఎన్నో నష్టాలను కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందని వాటిని బాలికల దశ నుండి అవగాహన కల్పించాలని ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశం అని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్యామ సుగుణ కుమారి,సర్పంచ్ పెరిల్లా, సచివాలయం కోఆర్డినేటర్ జోష్ణ, అంగన్వాడి సూపర్వైజర్ తోయ లక్ష్మి, అంగన్వాడి ఉపాధ్యాయురాలు రాణి, గౌరీ నిర్మల, ఆశా వర్కర్ భాగ్యలక్ష్మి, ఇలియావతి, బాలికలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గంగమ్మ జాతరలో
# భక్తుల తోటి వేషధారణ

(మొదటిపేజీ తరువాయి)

ప్రతీకగా నిలుస్తుందిని తెలిపారు. భక్తులు వేప మండలు పట్టుకోవడం, ఒకరినొకరు తిట్టుకోవడం వంటి సంప్రదాయాలను పాటించడం విశేషం. ఆచారాలు, సంప్రదాయ వేషాలతో గంగమ్మ తల్లిని సంతోషపెట్టేతె అనుగ్రహిస్తారని భక్తుల నమ్మకం.చిన్నా పెద్దా అనే తేడా లేకుండా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించడం, ఆలయం భక్తులతో కిటకిటలాడటం ఈ జాతర వైభవం ప్రాముఖ్యత తెలియజేస్తున్నది.









## 10లోపు ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకోండి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ సంబంధించి రుణాల కొరకు



దరఖాస్తు చేసుకోవడానికి 10వతేదీ చివరి అని అర్హత గల అభ్యర్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరుపై సంబంధిత అధికారులతో కలిసి వర్చువల్ విధానంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందదల్చినవారు ఈనెల 10వ తేది లోపల దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాకు మొత్తం 1267 యూనిట్ లు మంజూరయ్యాయని వీటి మొత్తం విలువ సుమారుగా 53 కోట్ల రూపాయలని ఇందులో సబ్సిడీ కింద సుమారుగా 21 కోట్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మే 20వ తేది లోపు ఇంటర్వ్యూ లు నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సబ్సిడీ ఒక లక్ష రూపాయల నుండి 8 లక్షల వరకు ఆయా స్కీమ్ లను బట్టి మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చెన్నయ్య, ఎల్ డి ఎం విశ్వనాథరెడ్డి, వర్చువల్ విధానంలో బ్యాంకు అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# రసాయనాల మామిడితో అనారోగ్యం

(మొదటిపేజీ తరువాయి)

మంచి రంగును స్వయంగా చేకూర్చుకుంటాయి. తద్వారా వచ్చిన రుచి, పోషకాలు ఆరోగ్యానికి ఉపయోగపడతాయి. ఈ తరహా పద్ధతులకు స్వస్తి చెప్పి నేడు డబ్బులకు కకుర్తి పడి రసాయనాలను వాడడం ద్వారా పక్వానికి వచ్చే పండ్లను తినడం శ్రేయస్కరం కాదు. తప్పనిసరి పరిస్థితుల్లో ఇది లియన్ వాయువు 100 సీపీఎంలు మాత్రమే విని యోగించాల్సి ఉంటుంది. ఈ వాయువును 24 గంటలు తగిలేటట్టుగా ఐదు రోజులు కాయలను ఉంచితే సహజత్వానికి దగ్గరగా ఎటువంటి హాని లేకుండా పక్వానికి వస్తాయి. మామిడి కాయల కోత అనంతరం వంద లీటర్ల నీటికి 18 ఎంఎల్ ఎత్రిల్ రసాయనాలు పూసిన మామిడి పండ్లు కలిపి అందులో ముంచి అరబెడితే సహజత్వానికి దగ్గరగా పండుతాయి. మరింత సురక్షితంగా పం డించాలంటే ఇళ్లల్లో వరిగడ్డి,బోధ వేసి మామిడి కాయలను నిల్వ ఉంచడం ద్వారా పండించవచ్చు. రంగు చూసి మోసపోవడం, సీజన్ కు ముందు వచ్చే పండ్లను తినడం ఆరోగ్యకరం కాదు అది అనారోగ్యానికి కారణం అవుతుంది. బహిరంగ మార్కెట్లో పండ్లను కొని తినేముందు ఉప్పు నీటిలో 20 నిమి షాలు ఉంచి తిరిగి మంచి నీటితో శుభ్రంగా కడిగి అనంతరం తొక్క తీసి తినడం మంచిది.

**తేడాలను గుర్తించండిలా....** కృత్రిమంగా మగ్గపెడుతున్న ఏ రకం పండ్లును కొని తిందా మన్న రుచిగా ఉండడం లేదు. అరటి పండ్లు రెండు కంటే ఎక్కవ తింటే అదోరకమైన మత్తు శరీరంలో ఆవరిస్తుంది. కళ్లు బైర్లు కమ్ముతున్నాయి. ఆరో గ్యమని పండ్లు తింటే చివరకు రసాయనాలు మిక్సింగ్ వలన ఆనారోగ్యం పాలవుతున్నాం. అదే పక్వానికి వస్తే వాటి రుచి, వాసన, రంగు వేరుగా ఉంటుంది.

### మార్కెట్‌లో ఇలాంటి పళ్లను అమ్మకుండా నిషేధించాలి

ముదురు ఆకుపచ్చ రంగులో ఉండి లోపలి భాగం పరిపక్వంగా ఉంటుంది. కృత్రిమంగా పండే పండ్లు మొత్తం ఒకే విధమైన రంగును కలిగి ఉంటాయి. పైకి పండినట్టు కనిపించినా లోపల రుచిలో తేడా ఉండి పుల్లదనం ఉంటుంది. సహజంగా పండే పండ్ల నుంచి వచ్చే వాసన ఇట్టే గుర్తించవచ్చు. కృత్రిమంగా పండించిన పండ్ల నుంచి వాసన ఏమాత్రం రాదు.

### అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాం

రసాయాలను ఉపయోగించిన పండ్లు తినడం వలన ఆరోగ్యానికి హాని, దీని వలన కడుపులో అల్సర్, కేన్సర్ తోపాటు కాలేయం. మూత్ర పిండాల వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. వినియోగదారులు శ్రేష్టమైన, సహజసిద్ధంగా పండే మామిడి పండ్లను తినాలి. నిషేధిత పదార్థాలను వాడి మామిడిని పండించి బహిరంగ మార్కెట్లో విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి.

## ఇస్రో కేంద్రాల వద్ద హై అలర్ట్

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా శ్రీహరికోట రాకేట్ కేంద్రం భారత దేశానికి గుండె లాంటిది. ప్రస్తుతం జరుగుతున్న పాకిస్తాన్‌తో అధ్రిక్తతల నేపథ్యంలో, భారత దేశంలోని ఇస్రో కేంద్రాల్లో భద్రత వ్యవస్థలను. కట్టుదిట్టం చేశారు. దీంతో ప్రస్తుతం సీఐఎస్ఎఫ్ సిబ్బంది సంఖ్యను కూడా పెంచినట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగా రాకేట్ కేంద్రంలో యాక్సెస్ పాయింట్లు వద్ద స్కానింగ్. వాహన తనిఖీలు మరింత కఠినం చేశారు. దేశ భద్రతను ముందస్తుగా కాపాడేందుకు ఈ చర్యలు తీసుకొంటున్నట్లు తెలుస్తుంది. దీంతో షార్ కేంద్రాల వద్ద హై అలర్ట్ చేశారు.



## గంగమ్మ జాతరలో సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా నిరంతరం ఉండాలి
### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ జాతరలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గంగ జాతర సందర్భంగా ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను శుక్రవారం వివిధ శాఖల అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ గంగ జాతరను వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. 12వ తేదీ సాయంత్రం నుండి 14వ తేదీ ఉదయం వరకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేశామని అన్నారు. గ్యాలరీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భక్తులు పొంగళ్ళు పెట్టుకునేందుకు మార్కెట్ లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. భక్తులు అందరూ ప్రశాంతంగా వచ్చి అమ్మవారిని దర్శించుకుని వెళ్ళాలని అన్నారు. వృద్ధులు, వికలాంగులు, పిల్లలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ట్రాఫిక్ పోలీసులు కూడా వాహనాలు లోనికి రాకుండా తగు చర్యలు తీసుకుంటున్నారన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, డీఎస్పీలు భక్తవత్సలం, రామకృష్ణ ఆచారి, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఆలయ ఈవో జయకుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసీపీ బాలాజి ఉన్నారు.





జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## అంధులకు శ్రీవారి దర్శన భాగ్యం పూర్వ జన్మ సుకృతం అంటున్న టీటీడీ పాలకమండలి సభ్యుడు



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం జన్మజన్మల పుణ్య ఫలంగా భావిస్తారు భక్తులు. స్వామి వారి చల్లని చూపు కరుణ మనపై ఉంటే చాలు అన్ని పనుల్లో విజయాలు తథ్యమని భావిస్తారు. ఎన్నో వ్యయ ప్రయాసలు కుర్చీ స్వామి వారిని క్షణకాలం దర్శిస్తారు భక్తులు. అలాంటిది తమ మనో నేత్రంతో దర్శించే అంధులకు ఆ దేవదేవుని దర్శన భాగ్యం కలిగితే వారి ఆనందాలకు అవధులు ఉండవు. స్వామి వారి ఆలయంలో ఆ దేవదేవుని దివ్య శక్తులు స్పృశిస్తే చాలను భావించారు. టీటీడీ అధికారులు, పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి సహకారంతో శుక్రవారం ఉదయం శ్రీవారి కల్యాణోత్సవ సేవలో పాల్గొని తరించి పోయారు. దాదాపు 100 మంది దివ్యాంగులు శ్రీవారి సేవలో పాల్గొంటాం విశేషం.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ డిప్యూటీ సీఎం



కార్వేటినగరం మేజర్‌న్యూస్: మండలంలోని సురేంద్ర నగరం పంచాయతీ పరిధిలో ఉన్న వైయస్సార్ పార్టీ చెందిన వెంకటరమణ ఆదెమ్మ దంపతుల కుమారుడైన వివాహానికి హాజరై దంపతులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి నాఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరియా స్వామి రెడ్డి, పద్మనాభ శెట్టి, వేల్ రాజ్, గంగిరెడ్డి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు స్కిల్ అప్ శిక్షణ కార్యక్రమం



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఆలత్తూరు మరియు కొల్లాగుంట గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు "స్కిల్ అప్" శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి హేమలత నేతృత్వంలో ఏర్పాటుచేశారు. ఈ శిక్షణలో రైతులకు పంటల ఎంపిక, మృద నిర్వహణ, పురుగుమందుల వినియోగం, తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందే పద్ధతులు, ఆధునిక సాగు సాంకేతికతలు, బయోఫెర్టిలైజర్లు వాడకం, వాతావరణ మార్పుల ప్రభావం మరియు ఫలితంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై పూర్తి అవగాహన కల్పించబడింది. రైతుల చైతన్యం పెరగాలి ఈ సందర్భంగా హేమలత మాట్లాడుతూ, "ప్రస్తుత కాలంలో వ్యవసాయ రంగంలో జరిగే మార్పులను అర్థం చేసుకుని వాటిని అమలు చేయడం రైతుల భవిష్యత్తుకు అవసరం. ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలు, మద్దతు ధరలు, సాగుకు సంబంధించిన నూతన సాంకేతికతలపై సమాచారం కలిగినప్పుడే రైతు ముందుకు వెళ్ళగలడు" అన్నారు. రైతుల నుండి స్పందన: కార్యక్రమంలో పాల్గొన్న రైతులు శిక్షణ వల్ల ఎంతో ఉపయోగం జరిగిందని, ఇది తమలో ఆత్మవిశ్వాసం పెంచిందని అభిప్రాయపడ్డారు. అంతేకాక, భవిష్యత్తులో ఇతర రైతులకూ ఈ జ్ఞానాన్ని పంచుకుంటామని తెలిపారు. మరిన్ని అధికారులు పాల్గొన్నారు: ఈ కార్యక్రమంలో గాయత్రి, వ్యవసాయ సహాయకులు, గ్రామ సర్పంచులు, రైతు సమితుల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం చివర్లో రైతులకు సూచనలు లిఖిత పత్రాల రూపంలో పంపిణీ చేయడంతో పాటు, కొంతమందికి ప్రాక్టికల్ డెమో కూడా ఇచ్చారు.

## ఏఐవైఎఫ్ 17 వ జాతీయ మహా సభలు జయప్రదం చేయండి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం కూరగాయలు మార్కెట్ వద్ద ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహా సభలు జయప్రదం చేయాలని కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి జనమాల గురవయ్య విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 15 నుండి 18 వతేదీ వరకు జరుగుతున్నా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. దేశ నలుమూలలు నుండి జాతీయ నాయకులు. రాష్ట్ర నాయకులు. జిల్లా స్థాయి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి, ఏఐఎస్ఎఫ్ తిరుపతి జిల్లా సహాయ కార్యదర్శి కోగిలి ముని చందు, ప్రజానాట్యమండలి చారులత, మురళి, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# ఉగ్రవాదం అంతానికి సిపిఎం సహకరిస్తుంది

**- రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల ఎత్తుగడలను కేంద్ర కమిటీలో చర్చిస్తాం**

**- సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ..**




**తిరుపతి, మేజర్ న్యూస్:** దేశ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు తగ్గించి సాధారణ జనజీవన పరిస్థితి పునరుద్ధరణకు, శాంతి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని సిపిఎం జాతీయ ప్రధానకార్యదర్శి ఎంఎ బేబీ పిలుపునిచ్చారు. ఆయన శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో దేశ రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తీవ్రవాదుల అణచివేతకు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతమయ్యిందని తెలిపారని, తీవ్రవాదుల అణచివేత కార్యక్రమం విజయవంతమైనందున దేశ సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు తగ్గించే దిశగా కేంద్రం చర్యలు చేపట్టాలని ఎంఎ బేబీ కోరారు. అదే సమయంలో సరిహద్దులో ఒక వేళ పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు పాల్పడితే అందుకు దీటుగా బదులిచ్చేలా మిలిటరీ పరమైన కార్యాచరణకు కేంద్ర ప్రభుత్వం సమయానుకూలంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ పేరుతో అమాయకుల ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. తీవ్రవాదం అంతానికి, పెహల్గాం హంతకులను అప్పజెప్పడానికి పాకిస్తాన్ పై వివిధ వేదికల ద్వారా వత్తిడి తీసుకురావాలని అన్నారు. కులగణన కేవలం బీహార్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కేంద్రం ప్రకటించిందన్న భావన ప్రజల్లో ఉందని తెలిపారు. కేంద్రం కులగణన చేపట్టేందుకు అవసరమైన మార్గదర్శకాలు ఇప్పటి వరకు ప్రకటించకపోవడం దీనిని బలపరుస్తోందని తెలిపారు. కేవలం కులగణనతో సమస్య పరిష్కారం కాదని, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి తదితర స్థితిగతుల అధ్యయనం కూడా కలిపి సమగ్ర సర్వేగా చేస్తే ప్రజల వాస్తవ పరిస్థితి క్షేత్ర స్థాయిలో తెలుసుకోవడానికి వీలవుతుందన్నారు. రానున్న అక్టోబర్ నెలలో నిర్వహించనున్న బీహార్ ఎన్నికల పోరులో బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ మతతత్వ రాజకీయ పార్టీలను ఎదుర్కొనేందుకు ఒక విశాల ప్రాతిపదికన ప్రజాస్వామ్య అభ్యుదయ రాజకీయ శక్తులతో కలసి వామపక్ష పార్టీలు "మహాకూటమిగా పని చేయనున్నాయని పేర్కొన్నారు. ఇదే విషయమై ఇటీవల బీహార్ రాష్ట్ర పర్యటనలో ఆర్జెడి నేత తేజస్వీ యాదవ్ తో సమావేశమై చర్చించినట్లు చెప్పారు. అలాగే బీహార్ లోని సిపిఐ ఇతర వామపక్ష నాయకులతో కూడా ఎత్తుగడలపై మాట్లాడినట్లు తెలిపారు. ప్రజలు మతతత్వ శక్తుల ఆకర్షణీయ విధానాలకు మోసపోకుండా ఐక్యత, అభివృద్ధి, మత సామరస్యం కోసం కృషి చేసే పార్టీలకు మద్దతివ్వాలిని పిలుపునిచ్చారు. రానున్న కాలంలో కేరళ తమిళనాడు పాండిచ్చేరి పశ్చిమ బెంగాల్ అస్సాం రాష్ట్రాలలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తాము కేంద్ర కమిటీ సమావేశంలో చర్చించి ఎన్నికల ఎత్తుగడలను రూపొందిస్తామని బేబీ వివరించారు. తమిళనాడు మదురైలో నిర్వహించిన 24వ మహాసభల్లో తాను ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యానని, అనంతరం దక్షణాది ఉత్తరాది రాష్ట్రాల్లో పార్టీ. 'నాయకులను కలుసుకుని వారితో స్థానిక విషయాలపై చర్చిస్తూ పర్యటిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే పశ్చిమ బెంగాల్, కేరళ, తమిళనాడు రాష్ట్రాలల్లో పర్యటించానని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లోని రాష్ట్ర కమిటీ సమావేశాల్లో పాల్గొనేందుకు తిరుపతికి వచ్చానని తెలిపారు. 24వ పార్టీ అఖిలభారత సమావేశాల్లో దేశ అభివృద్ధికి, సమైక్యతకు, సమగ్రతకు ముప్పు కలింగించేలా పెచ్చరిల్లుతున్న మతతత్వ శక్తులను ఎదుర్కొనే ప్రధాన లక్ష్యంతో సిపిఎం పోరాటాలు చేయాలని తీర్మానించి నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వి. నాగరాజు, కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి పాల్గొన్నారు.

# ఘనంగా తెలుగు తమ్ముళ్ళు జన్మదినం వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గత వైసిపి ప్రభుత్వ అరాచకాలు. మాజీ శాసనసభ్యులు కబ్జాకొరు బియ్యపు మధుసూదన్ రెడ్డి అరాచకాలకు ఎదురొడ్డి పోరాడిన పోరాట యోధులు, తెలుగుదేశం పార్టీకి చెందిన సీనియర్ నాయకులు జన్మదినాన్ని పురస్కరించుకొని తెలుగు తమ్ముళ్ళు పుట్టిన రోజు సంబరాలు ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణం జయరాం రావు వీధి తెలుగుదేశం పార్టీ,మ ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటు



చేసిన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తొట్టంబేడు మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు, శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్. మైనారిటీ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకుడు సయ్యద్ చాంద్ బాషాలు జన్మదినాన్ని పురస్కరించుకొని వారి చేతుల మీదుగా కేక్ కట్ చేయించి, దుశ్శాలవాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డా.జి. దశరధాచారి, రెడ్డివారి గురవారెడ్డి, మిన్నల్ రవి, గాలి మురళి నాయుడు, రావిళ్ళ మునిరాజా నాయుడు, డా.నివేదిత మోరె, నాగమల్లి దుర్గాప్రసాద్, డా.యం.ఉమేష్ రావు, పేట బాలాజీ రెడ్డి, కాసరం రమేష్, వజ్రం కిషోర్, దొరైరాజ్ రెడ్డి, మునిరాజా యాదవ్, డి.వి. నారాయణ, కోట చంద్ర శేఖర్, కె.వి.ప్రతాప్, మురళి, షేక్ మహబూబ్ బాషా,చాంద్ బాషా, యం.యస్.రెడ్డి, నాగరాజు, భాస్కర్, రాకేష్, మణికంఠ, ఆనంద్ గౌడ్, రమేష్, సతీష్, కిరణ్, వినోద్, వెంకటస్వామి, సురేష్, లోకేష్, నూర్ మొహమ్మద్, చాంద్ బాషా, ముజీబ్, ఆదిల్, రియాజ్, సమద్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీలు విధిగా పరీక్షలు నిర్వహించుకోవాలి

**గుడిపాల, మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన సురక్షిత మాతృత అభియాన్ కార్యక్రమం భాగంగా గుడిపాల మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ సంధ్య ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సంధ్య మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా పోషకాహారంతో పాటు ఐరన్ మరియు కాల్షియం మాత్రలు వాడాలని,ప్రతినెల తప్పనిసరిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు నిర్వహించుకోవాలని గర్భిణీలకు సూచించారు.. గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రతి నెల ఆశా వర్కర్లు,ఏఎన్ఎ ద్వారా గర్భిణీలు పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలకు ఏవైనా సమస్యలుతలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే చికిత్సలు అందిస్తామని తెలిపారు. గర్భిణీలో పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టు పోయే బిడ్డ ఆరోగ్యవంతంగా జన్మిస్తారు డాక్టర్ సంధ్య తెలిపారు. ఈ కార్యక్రమంలోకమ్యూనిస్టు హెల్త్ ఆఫీసర్ సూర్య నారాయణ, మండల వైద్యాధికారి డాక్టర్ సంధ్య,హెల్త్ సూపర్వైజర్ విజయ, టెక్నీషియన్ వెంకటేష్, ఆశాకార్యకర్తలు,ఆశ వర్కర్లు,గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.



## ధర్మరాజుల ఆలయంలో ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో వెలిసిన ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో శుక్రవారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు, రాహుకాలం పూజలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి, సహాయ కార్యదర్శి సాయి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఛాయాపురంలో

# సీఎం పర్యటన దృశ్యమాలిక


























## ఇంటిగ్రేడ్ కౌన్సెలింగ్ పరీక్ష కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా ప్రోగ్రాం మేనేజర్ కోటిరెడ్డి

బంగారుపాలెం మేజర్‌న్యూస్: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని ఇంటిగ్రేడ్ కౌన్సిలింగ్ కేంద్రంను (ఐటిసిటీ)శుక్రవారం జిల్లా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ బి.కోటిరెడ్డి ఆకస్మితంగా తనిఖీ చేశారు.కేంద్రమునకు ఎంత మంది ఎయిడ్స్/హెచ్ ఐ వి పెసెంట్లు వస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకుని రికార్డులను తనిఖీ చేశారు.గర్భవతులకు హెచ్ ఐ వి పరీక్షలు తప్పనిసరిగా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యాధికారిని డాక్టర్ శిరీషా, టెక్నీకల్ ఆఫీసర్ శశిధర్ రెడ్డి,కౌన్సిలర్ బాబు,ల్యాబ్ టెక్నీషియన్ జయచంద్ర,భువన,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలి

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కర్ర బల్లవోలు, వజ్జవారిపాలెం సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు శనివారం నాడు ఉదయం 8:30 నుంచి 11:30 వరకు మరమ్మత్తులు కారణంగా విద్యుత్ నిలిపివేయబడుతుందని ఓజీలి విద్యుత్ శాఖ ఏఈ అనిల్ కుమార్ శుక్రవారం నాడు ఓ ప్రకటనలో తెలియజేశారు. దీనిని సంబంధిత గ్రామాలలోని ప్రజలు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది ఎస్సై నాగేశ్వరావు కథనం మేరకు చౌడేపల్లి పరిధిలోని గడ్డంవారిపల్లి మార్గంలో గల యానాది పాలెం కు చెందిన రెడ్డప్ప 31 కూలి పనులు చేసుకుంటూ జీవించేవాడు ఈ క్రమంలో చిన్న ఎలుకుంట్ల వద్ద మామిడి తోటలో కాపలాకని కూలి కుదుర్చుకున్నాడు ఈ నేపథ్యంలో గురువారం రాత్రి



మామిడి తోట వద్దకు కాలినడకన వెళుతున్న రెడ్డప్పను చౌడేపల్లి పుంగనూరు మార్గంలోని చిన్న ఎల్లకుంటకు సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొన్నది ఈ ప్రమాదంలో రెడ్డప్ప అక్కడికక్కడే మృతిచెందగా అతని రోడ్డు నుంచి ఈడ్చుకుంటూ వెళ్లి పొలాల్లోకి పడేసి గుర్తు తెలియని వ్యక్తులు వెళ్లిపోయారు ఈ మేరకు మృతుడి భార్య రాజేశ్వరి ఫిర్యాదు పై కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## డాక్టర్ ఎస్.చందన ప్రియకు సివిల్ అసిస్టెంట్ పోస్ట్

బంగారుపాళ్యం మేజర్ న్యూస్ : మండలంలోని నెహ్రూ వీధికి చెందిన గ్రేడ్స్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ ఎస్. శేషాద్రి జిఏఎస్ సుమతి ఉపాధ్యాయురాలు కుమార్తె డాక్టర్, యస్.చందనప్రియ శేషాద్రి యం .బీ. బీ ఎస్ బంగ్లాదేశ్ లో గత 7 సంవత్సరాలు అక్కడే ఇంటెన్సిప్ పూర్తి చేసి 85% మార్కులతో పాస్ అయి బంగ్లాదేశ్ డాక యూనివర్సిటీ లో 2% ర్యాంక్ సాధించి, ఇండియాలో ఎంసీఐ పాస్ అయినది. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీఆర్ యూనివర్సిటీ లో మెంబర్షిప్ తీసుకొని గుర్తింపు పొందినది. 85% మార్క్స్ సాధించి మన రాష్ట్రంలో మెరిట్ లిస్టులో 122 నంబర్లో నిలిచి చిత్తూరు జిల్లాలోని పలమనేరు ప్రభుత్వ వైద్యశాలయందు



సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా మెరిట్ లిస్ట్ లో విజయవాడ ఎన్టీఆర్ యూనివర్సిటీ లో జరిగిన కౌన్సిలింగ్ లో సివిల్ అసిస్టెంట్ పోస్ట్ సాధించడం జరిగింది. శుక్రవారం పలమనేరు కాకతోపు అర్బన్ హెల్త్ సెంటర్ నందు జాయిన్ అయింది. ఈకార్యక్రమానికి శేషాద్రి కుటుంబ సభ్యులు, టీచర్స్, ఆశా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది హాజరై డాక్టర్ చందనప్రియ కు బొకే శాలువాతో సన్మానించడం జరిగింది.

## ఘనంగా ముగిసిన 100 గ్రామాల్లో ఇంటింటి ప్రచారం



**పాకాల , మేజర్‌న్యూస్ :** శ్రీశ్రీశ్రీఆచార్య ప్రబోధా నంద యోగీశ్వరులు వారి దివ్య ఆశీస్సులతో వేసవి సెలవులను పురస్కరించుకుని ఎప్రిల్ 30 నుండి మే 9 వరకు పదిరోజుల భగవద్గీత ప్రచారం ముగిసింది. 10 వ రోజు "త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక" వి.కోట కమిటీ , బంగారుపాళ్యం కమిటీ మదనపల్లి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి జిల్లా, పాకాల మండలం లోని పాకాల టౌన్ లోని భారతం మిట్ట, రైల్వే క్వార్టర్స్, అడుసు పల్లి , అడుసుపల్లి హరిజనవాడ, పంటపల్లి, ఇరంగారిపల్లి, ముద్దలపల్లి, శ్రీనివాస నగర్, బారించెరువు, దేశిరెడ్డిపల్లి, ఎల్లంపల్లి 10 గ్రామాల్లోలి త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- వి .కోట కమిటీ, బంగారుపాళ్యం కమిటీ, మదనపల్లి కమిటీ ల సభ్యులు కె అశోక్‌బాబు, బాలాజీ, ధనుంజయ, వెంకటరత్నం, రవి , పద్మావతి, ఆషా, సంతోష్, చరణ్, వాణిశ్రీ, ఝాన్సీ, విజయ్, హరి, హేమతేజశ్వి, గౌతమ్, ఉదయ్ , సుస్మిత, ఆర్. సరళాదేవి లు పాల్గొన్నారు.

## సబ్సిడీ ద్వారా రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**చంద్రగిరి,మేజర్ న్యూస్:** చంద్రగిరి మండల ఎంపీడీవో కార్యాలయం ఆవరణములో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా, రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు పంపిణీ కార్యక్రమానికి, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పులివర్తి నానిపాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం మనీ, పార్టీలకు అతీతంగా మండలంలోని రైతులందరికీ పనిముట్లు పంపిణీ, పశువుల దాణా పంపిణీ చేస్తున్నామని తెలిపారు.చంద్రగిరి మండలంలో మినీ గోకులాలు 483 అప్లై చేయగా, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం 103 మంజూరు చేసిందన్నారు. చంద్రగిరి మండలంలో సుమారు 2లక్షల 65 వేల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా రైతులకు పనిముట్లు పంపిణీ చేసినట్టు తెలిపారు.చంద్రగిరి నియోజకవర్గంలో రైతులు పడుతున్న కష్టాలను అసెంబ్లీలో ప్రస్తావించి, రాష్ట్ర



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెమనాయుడు వారి దృష్టికి తీసుకువెళ్లినట్లు రైతులకు తెలిపారు. కార్యక్రమంలోటిడిపి నాయకులు రమేష్ రెడ్డి, పల్లినేని సుబ్రహ్మణ్యంనాయుడు , గౌస్ బాషా, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, ప్రవీణ్ రాయల్,ధనంజయ రెడ్డి, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ కార్యకర్తలను వేధించే వారిని వదలి పెట్టం

### - కార్యకర్తలకు అండగా ఉంటా
### -మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



**తొట్టంబేడు మేజర్ న్యూస్:** వేధించే వారిని ఎవరినీ వదలి పెట్టనని. వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటానని శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి చెప్పారు. వైసీపీ కార్యాలయంలో శుక్రవారం తొట్టంబేడు నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బియ్యపు మధుసూదనరెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్రీకాళహస్తిలో వైసీపీ వారిపై వేధింపులు ఎక్కువయ్యాయన్నారు. ఏ కారణం లేకుండానే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు రాస్తే మీడియాపై కూడా దాడులకు తెగబడటం దారుణమన్నారు. ఇది మంచి సంప్రదాయం కాదన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు అన్ని పార్టీల వారికి సాయం చేసేవానని ఆయన చెప్పారు. ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో ఉన్న వారు కూడా తన దగ్గర సాయం పొందిన వాళ్లు ఉన్నారన్నారు. కానీ నేడు శ్రీకాళహస్తిలో ఆ పరిస్థితి లేదన్నారు. శ్రీకాళహస్తి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కొత్త సంప్రదాయానికి టీడీపీ ప్రభుత్వం నాంది పలుతున్నారన్నారు. రైతుల పొలాలను దున్నేయడం, టేకు చెట్లు కాల్చివేయడం అలాగే విలేకరులను పై దాడి చేయడం, ప్రశ్నిస్తున్న వారిపై కేసులు పెట్టి పోలీస్ స్టేషన్లో తీసుకెళ్లి చిత్రహింసలు పెట్టడం చూస్తున్నామన్నారు. తనపై కూడా కేసులు పెట్టారన్నారు. తన సానుభూతి పరులను ఇబ్బంది పెట్టాలని చూస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారన్నారు. బొజ్జల కుటుంబం తమకు ఎప్పటికీ ప్రత్యర్థులే అన్నారు. ఈమధ్య తాను వారితో కలిసి పోయానని కొందరు పుకార్లు లేపుతున్నారన్నారు. ఇందులో వాస్తవం లేదన్నారు. ఇకపై గతంలో చేసిన తప్పులు జరగవన్నారు. ప్రజల్లో మార్పు మొదలైందని... వచ్చే ఎన్నికల్లో జగన్ విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నేతలు ఉన్నం వాసుదేవనాయుడు, అంజూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**- ఆంధ్రప్రదేశ్ బాస్కెట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, బాస్కెట్బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కోశాధికారి చంగలరాయ నాయుడు**

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** క్రీడలతో మానసిక ఉల్లాసం సాధ్యం అవుతుందని ఆంధ్రప్రదేశ్ బాస్కెట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, బాస్కెట్బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కోశాధికారి చంగలరాయ నాయుడు తెలిపారు. శుక్రవారం సాయంత్రం చిత్తూరు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో జిల్లా వ్యాప్తంగా 48 వేసవి శిక్షణ తరగతులకు హాజరవుతున్న క్రీడాకారులకు ఉచిత క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. బాస్కెట్బాల్ క్రీడలో లో 260 మంది విద్యార్థులు హాజరు కావడం హర్షనియమన్నారు. ఇందులో బాలికలు 110 మంది హాజరు కావడం శుభ సూచకమన్నారు. వాలీబాల్ అసోసియేషన్ చిత్తూరు జిల్లా కోశాధికారి మురారి మాట్లాడుతూ ప్రతి ఒక్క క్రీడాకారుడు వేసవి శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం పీడీలు పీటిలు ఇన్చార్జి లకు ఉచిత క్రీడా పరికరాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిఎస్డివో బాలాజీ, సీనియర్ కోచ్ బాబు, జాను, సలీం, పిడీలు పిటిలు క్రీడాకారులు పాల్గొన్నారు.







## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో 42వ వార్షికోత్సవ ఉత్సవాలు



**బంగారుపాలెం మేజర్‌న్యూస్ :** బంగారుపాళ్యం మండలం బొమ్మాయిపల్లి గ్రామంలో వెలసిన శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం 42వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం నాడు ఆలయ ఉభయదారులు శ్రీ ఇండస్ట్రీస్ అధినేత మమత ఈశ్వర్ నాయుడు వారి ఆధ్వర్యంలో గణపతి పూజ, లక్ష్మీపతి హెూమం, నవగ్రహ శాంతి హెూమం, వీరబ్రహ్మేంద్రస్వామి హెూమం, శంకు పూజ, పూర్ణాహుతి, విశేషాలంకరణ, తీర్థప్రసాద వినియోగం వైభవంగా నిర్వహిస్తున్నట్లు గ్రామస్థులు తెలిపారు. అనంతరం రథోత్సవం, కళ్యాణోత్సవం, అన్నదాన కార్యక్రమం, ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బ్రహ్మశ్రీ మాడూరి ఆదిత్య శర్మ"చే ప్రవచనాలు నిర్వహిస్తున్నట్లు ఉభయ దారులు తెలిపారు. ఈ కార్యనిర్వాహకులుగా కె.పట్టాభి, కె.మునస్వామి, కె.నారాయణస్వామి, కె.రవి, కె.రమేష్, బొమ్మాయిపల్లి గ్రామస్తులు వ్యవహరిస్తున్నారు.

# గంగమ్మను దర్శించుకున్న జిల్లా కలెక్టర్

### భక్తులకు మంచి దర్శన భాగ్యం కల్పించేల ఏర్పాట్లు
### జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ తల్లి నీ



దర్శించుకున్న జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ ఆలయ పూజారి శాస్త్రోక్తంగా పూజలు చేసి అమ్మవారి హారతి, తీర్థ ప్రసాదాలు జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. శుక్రవారం సాయంత్రం తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ తల్లి దర్శనం



చేసుకొన్న అనంతరం ఆలయం వద్ద ఏర్పాట్లును మున్సిపల్ కమిషనర్ మౌర్య తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భక్తులకు మంచి దర్శన భాగ్యం కల్పించేల ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ లాంఛనాలతో ప్రతి సంవత్సరం మున్సిపల్ కార్పొరేషన్, తుడా, టీటీడీ వారి సహకారంతో ప్రతి సంవ త్సరం జాతరను ప్రతి ఏడాది జిల్లాలో వైభవంగా తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ జాతరను జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. గంగమ్మ జాతర ఏర్పాట్ల పై నెల రోజుల నుంచి జిల్లా స్థాయిలో ప్రజా ప్రతినిధులతో కలిసి సమీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంగమ్మ జాతర సందర్భంగా ప్రత్యేక ఉత్సవ కమిటీని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గంగమ్మ జాతరకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను మునిసిపల్ కమిషనర్ మౌర్య పర్యవేక్షించుకుంటున్నారని, జాతరకు వచ్చిన భక్తులతో ఏర్పాట్లు కు సంబంధించిన అభిప్రాయం కూడా తీసుకోవడం జరిగిందని వారు ఏర్పాట్లు చక్కగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు అని అన్నారు. 12, 13 తేదీలలో అమ్మవారి అభిషేకం కార్యక్రమం ఉంటుందని, ప్రత్యేకమైనటువంటి బందోబస్తు, కమాండ్ కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేస్తూ ఎక్కడ కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎండలు ఎక్కువగా ఉన్నందువలన భక్తులకు త్రాగునీరు, మజ్జిగ వంటి సదుపాయాలను దేవాదాయ శాఖ వారు ఏర్పాటు చేశారని తెలిపారు. గంగమ్మ తల్లిని దర్శించుకుని ఆశీస్సులు పొందడం ఎంతో సంతోషంగా ఉందని ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నానని అన్నారు. కలెక్టర్ వెంట ఆలయ ఈవో జయ కుమార్, జిల్లా దేవాదాయ శాఖ అధికారి రామకృష్ణారెడ్డి ఉన్నారు.









# అమరవీరునికి అశ్రునివాళి

### టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:**

దేశం కోసం పాకిస్తాన్ ఉగ్రమూకలతో పోరాడి కాల్పుల్లో వీరమరణం పొందిన అనంతపురం జిల్లా గోరంట్ల మండలం పుట్టగుండ్ల పల్లి గ్రామానికి చెందిన భారత సైనికుడు మురళి నాయక్ కు మరణం బాధాకరం అని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ అన్నారు. ఆ వీర జవాన్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండ ఉండి ఆదుకుంటుందని తెలిపారు.



# లోకేష్ పర్యటనను జయప్రదం చేసిన వారందరికి ప్రత్యేక ధన్యవాదాలు

### కార్యకర్తలకు, నాయకులకు ఎల్లవేలలా అండగా అందుబాటులో ఉంటాం
### సమిష్టిగా కృషి చేద్దాం- పార్టీని ముందుకు తీసుకెళ్తాం
### నియోజకవర్గ పరిశీలకులు చంద్రశేఖర్‌నాయుడు, కోఆర్డినేటర్ శ్రీపతిబాబు

**సత్యవేడు మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ మంత్రి నారా లోకేష్ పార్టీ అధికారంలోకి రాక మునుపు 'యువగళం' పాదయాత్ర లో చెప్పిన మాట ప్రకారం 'సత్యవేడు పర్యటన చేపట్టి, సమన్వయ సమావేశంలో కార్యకర్తలతో ముఖాముఖి భేటి నిర్వహించడం జరిగిందని ఆపార్టీ నియోజకవర్గ పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు, కోఆర్డినేటర్ శ్రీపతి బాబులు పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ పర్యటనను ద్విగ్వి జయము జయప్రదం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకులకు, అభిమానులకు , పేరు పేరున చంద్రశేఖర్ నాయుడు, శ్రీపతిబాబు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు, ప్రతి కార్యకర్తకు, నాయకులకు ఎల్లవేళలా అండగా నిలుస్తామని, అందుబాటులో ఉంటామని వారు తెలిపారు. అందరం సమిష్టిగా కృషి చేస్తూ, తెలుగుదేశం పార్టీని , పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో ముందుకు తీసుకెళ్ళాలని చంద్రశేఖర్ నాయుడు, శ్రీపతిబాబు పిలుపునిచ్చారు.

